# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 31-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 318 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఎప్పుడు బయటకు రావాలో కేసీఆర్‌కు తెలుసు

ఎప్పుడు బయటకు రావాలో కేసీఆర్‌కు తెలుసని కేటీఆర్ అన్నారు. ఆయన 24 ఏళ్లు కష్టపడ్డారని, ప్రస్తుతం కాస్త విశ్రాంతి తీసుకుంటున్నారని చెప్పారు. 2025లో బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నిక, సంస్థాగత కమిటీని వేస్తామన్నారు. తెలంగాణ బిడ్డ పీవీ నర్సింంహారావుపై కాంగ్రెస్ వివక్ష చూపుతోందని ఆరోపించారు. ఢిల్లీలో పీవీకి మెమోరియల్ కట్టాలని అసెంబ్లీలో తీర్మానం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

### విద్యార్థులకు సోషల్ టాలెంట్ టెస్టులు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ డిసెంబర్ 30నిజాంసాగర్ మండలంలో సోమవారం మండలస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌ను నిజాంసాగర్, మహ్మద్‌నగర్ ఎంఈవోలు తిరుపతి రెడ్డి, అమర్‌సింగ్ ప్రారంభించారు. మల్లూరు, నిజాంసాగర్, అచ్చంపేట జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు.




## అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ కన్నుమూత

- యూఎస్‌కి 39వ అధ్యక్షుడిగా పనిచేసిన కార్టర్
- 1977 నుంచి 1981 వరకు అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు
- అధ్యక్షుడిగా పనిచేసి, వందేళ్లు జీవించిన వ్యక్తిగానూ నిలిచిన జిమ్మీ కార్టర్

డిసెంబర్30,(నిజం చెపుతాం) అమెరికా మాజీ అధ్యక్షుడు, నోబెల్ శాంతి గ్రహీత జిమ్మీ కార్టర్ (100) కన్నుమూశారు. కార్టర్ జార్జియాలోని ప్లెయిన్స్‌లో ఉన్న తన నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచినట్లు కార్టర్ ఫౌండేషన్ తెలిపింది. కాగా, ఆయన 1977 నుంచి 1981 వరకు యూఎస్‌కి 39వ అధ్యక్షుడిగా పనిచేశారు. "నా తండ్రి నాకు మాత్రమే కాదు, శాంతి, మానవ హక్కులు, నిస్వార్ధ ప్రేమను విశ్వసించే ప్రతి ఒక్కరికీ హీరో" అని ఆయన కుమారుడు చిప్ కార్టర్ తెలిపారు. 1924 అక్టోబర్ 1న జన్మించిన జిమ్మీ కార్టర్.. ఈ ఏడాది తన వందో బర్త్‌డేను ఘనంగా జరుపుకున్నారు. ఇక ఆయన యూఎస్ అధ్యక్షుడిగా పనిచేసి, వందేళ్లు జీవించిన వ్యక్తిగానూ నిలిచారు.అధ్యక్షుడిగా తన సింగిల్ టర్మ్‌లో మానవ హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలపై కార్టర్ నిబద్ధతతో ఉన్నారు. ఇజ్రాయెల్-ఈజిప్ట్ మధ్య క్యాంప్ డేవిడ్ అకార్డ్స్ అని పిలిచే శాంతి ఒప్పందం ఏర్పడడంలో మధ్యవర్తిత్వం వహించారు.







# మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి..

## అసెంబ్లీలో రేవంత్ సర్కార్ తీర్మానం

### అసెంబ్లీలో మన్మోహన్‌కు ఘననివాళి

- మద్దతు తెలిపిన విపక్ష బీఆర్ఎస్ పార్టీ
- దేశానికి ఎనలేని సేవలు అందించారంటూ కొనియాడిన సీఎం రేవంత్
- భారతరత్న అవార్డుకు పూర్తి అర్హులన్న మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్30,(నిజం చెపుతాం) వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల కన్నుమూసిన భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారత రత్న' ప్రకటించాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి విపక్ష బీఆర్ఎస్ మద్దతు తెలిపింది.


మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలియజేసేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా సమావేశమైంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిలూదారని ప్రశంసించారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధిబాట పట్టించారని కొనియాడారు.దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని, వరుసగా రెండు పర్యాయాలు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, ఆర్బీఐ గవర్నర్‌గా ఎనలేని సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా పనిచేశారని చెప్పారు. దేశానికి విశిష్ట సేవలు అందించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.విపక్షనేత, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలంటూ ప్రవేశపెట్టిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తోందని ప్రకటించారు. దేశ అత్యున్నత పౌరపురస్కారానికి మన్మోహన్ సింగ్ పూర్తి అర్హులు అని పేర్కొన్నారు.



## పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం సక్సెస్

- టార్గెట్, ఛేజర్ అనే ఉపగ్రహాలను మోసుకెళ్లిన పీఎస్ఎల్వీ సి-60
- డాకింగ్, అన్ డాకింగ్ టెక్నాలజీ అభివృద్ధిలో భాగంగా తాజా ప్రయోగం
- ప్రయోగం విజయవంతం కావడంతో ఇస్రో సంబరాలు

డిసెంబర్30,(నిజం చెపుతాం) శ్రీహరికోటలోని షార్ రాకెట్ ప్రయోగం కేంద్రం నుంచి చేపట్టిన పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం సక్సెస్ అయింది. స్పేస్ డాకింగ్ ఎక్స్ పెరిమెంట్ (స్పేడెక్స్) లో భాగంగా టార్గెట్, ఛేజర్ అనే జంట ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ సి-60 రాకెట్ విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ రెండు శాటిలైట్ల బరువు 440 కిలోలు. ఈ రాత్రి 10 గంటల 15 సెకన్లకు కౌంట్ డౌన్ ముగియగా, రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. కాసేపటి తర్వాత ఎలాంటి లోపాలకు తావులేని రీతిలో టార్గెట్, ఛేజర్ ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి చేర్చింది. అంతరిక్షంలో స్పేస్ క్రాఫ్ట్ ల డాకింగ్, అన్ డాకింగ్ చేసేందుకు అవసరమైన టెక్నాలజీని అభివృద్ధి చేయడం ఈ రాకెట్ ప్రయోగం ముఖ్య ఉద్దేశం. సొంతంగా ఓ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలనుకుంటున్న భారత్ కు ఈ డాకింగ్, అన్ డాకింగ్ టెక్నాలజీ ఎంతో కీలకం. ఇప్పటివరకు ఈ టెక్నాలజీ అమెరికా, రష్యా, చైనా వద్ద మాత్రమే ఉంది. ఇక, పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం విజయవంతం అయిన నేపథ్యంలో, ఇస్రో వర్గాలు సంబరాలు చేసుకున్నాయి.




## తెలంగాణలో పలువురు ఐపీఎస్ అధికారుల బదిలీ

- 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన అధికారుల బదిలీ

హైదరాబాద్,డిసెంబర్30,(నిజం చెపుతాం) తెలంగాణలో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన అధికారులను బదిలీ చేసింది. ఉట్నూరు ఏఎస్పీగా కాజల్, ఆసిఫాబాద్ ఏఎస్పీగా ఎస్. చిత్తరంజన్ నియమితులయ్యారు.కామారెడ్డి ఏఎస్పీగా చైతన్యరెడ్డి, జనగామ ఏఎస్పీగా చేతన్ నితిన్, భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా శుభం ప్రకాశ్, నిర్మల్ ఏఎస్పీగా రాజేష్ మీనా, దేవరకొండ ఏఎస్పీగా మౌనిక, భువనగిరి ఏఎస్పీగా రాహుల్ రెడ్డి నియమితులయ్యారు.

## సత్య నాదెళ్లతో భేటీ అయిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు

- సత్య నాదెళ్ల నివాసంలో కలిసిన ముఖ్యమంత్రి
- స్కిల్ యూనివర్సిటీ మధ్య వారి మధ్య చర్చ




హైదరాబాద్,డిసెంబర్30,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని సత్య నాదెళ్ల నివాసానికి వెళ్లిన సీఎం ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సీఎం వెంట సీఎస్ శాంతికుమారి, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.స్కిల్ యూనివర్సిటీ, ఏఐ క్లౌడ్ కంప్యూటింగ్‌పై వారి మధ్య చర్చ జరిగింది. స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంపై సత్య నాదెళ్లతో చర్చించారు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలపై చర్చించారు. అలాగే ఏఐ సిటీలో ఆర్ అండ్ డీ ఏర్పాటుకు సహకారంపై కూడా చర్చ జరిగింది. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుపై చర్చ జరిగింది.క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కీలకపాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్స్ ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో తెలంగాణలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రం విస్తరణపై కూడా చర్చ జరిగింది.

## సిఫార్సు లేఖలకు ఆమోదం...

- రేవంత్ రెడ్డి నేతృత్వంలో కృషి చేశామన్న మంత్రి
- సిఫార్సు లేఖలకు ఆమోదం తెలపడం కొత్త ఏడాది కానుక అన్న మంత్రి
- తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం కొనసాగాలని ఆకాంక్ష
- మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్,డిసెంబర్30,(నిజం చెపుతాం) శ్రీవారి దర్శనంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించినందుకు ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు సాయంత్రం ఆమె సోషల్ మీడియా వేదికగా ఈ అంశంపై ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అంగీకరించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కృషి చేశామని, ఇది ఫలించిందన్నారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్రజాప్రతినిధుల సిఫార్సును అంగీకరించడం కొత్త సంవత్సర కానుకగా అభివర్ణించారు.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నిత్యం పరస్పర సహకారం అవసరమన్నారు. ఇది ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులకు ఆమోదం తెలిపినందుకు గాను ఏపీ సీఎంతో పాటు ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.



## అల్లు అర్జున్ బెయిల్ పిటీషన్ వాయిదా

- వచ్చే నెల 3న తీర్పు వెలువరిస్తామన్న న్యాయస్థానం
- రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై పోలీసుల కౌంటర్

హైదరాబాద్,డిసెంబర్30,(నిజం చెపుతాం) సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటకు, రేవతి మరణానికి కారణమయ్యారనే కేసులో పోలీసులు హీరో అల్లు అర్జున్ ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా.. కౌంటర్ దాఖలు చేయాలంటూ నాంపల్లి కోర్టు చిక్కడపల్లి పోలీసులకు సూచించింది.

## సినిమావాళ్లతో రేవంత్ రెడ్డి సెటిల్ చేసుకున్నారు

### అల్లు అర్జున్ వ్యవహారంపై మరోసారి స్పందించిన కేటీఆర్

- కేవలం ప్రచారం కోసమే సీఎం సినిమా వాళ్ల గురించి మాట్లాడుతున్నారని విమర్శ
- హామీలు, సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారని వ్యాఖ్య
- ఏసీబీ నమోదు చేసిన కేసులో బలం లేదని సీఎంకు తెలుసని వ్యాఖ్య
- ఎప్పుడు బయటకు రావాలో కేసీఆర్‌కు తెలుసన్న కేటీఆర్



హైదరాబాద్,డిసెంబర్30,(నిజం చెపుతాం) సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి స్పందించారు. కేవలం ప్రచారం కోసమే సీఎం రేవంత్ రెడ్డి సినిమా వాళ్ల గురించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. హామీలు, సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారన్నారు. నిత్యం అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం పాకులాడుతున్నారని విమర్శించారు. సినిమా వాళ్లతో రేవంత్ రెడ్డి సెటిల్ చేసుకున్నారని, అందుకే ఇప్పుడేమీ మాట్లాడటం లేదన్నారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... గురుకులాల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలన్నారు. రైతన్నలు, నేతన్నల మరణాలపైనా సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఏసీబీ నమోదు చేసిన కేసులో బలం లేదని తెలుసు..

తనపై ఏసీబీ నమోదు చేసిన కేసులో బలం లేదని సీఎం రేవంత్ రెడ్డికి తెలుసన్నారు. బీఆర్ఎస్ క్యాడర్‌లో ఇప్పుడు విశ్వాసం, ఆత్మస్థైర్యం కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం పెట్టిన కేసులకు భయపడేది లేదన్నారు. ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో తాను ఎక్కడా మాట మార్చలేదన్నారు. చెప్పినదానికే కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఈ-కార్ రేసు విషయంలో మంత్రి హోదాలోనే తానే డబ్బులు చెల్లించమన్నానని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను వార్డు సమావేశాల ద్వారానే ఎంపిక చేయాలి




### - నియోజకవర్గ కేంద్ర మైన ఆలేరు పట్టణంలో మొదటి విడత లో 1000 ఇండ్లు నిర్మించాలి.- ఎంఏ.ఇక్బాల్

ఆలేరు డిసెంబర్ 30 (నిజం చెపుతాం)సిపిఎం పట్టణ కమిటీ సమావేశము సీనియర్ నాయకులు వడ్డేమాన్ బాలరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్ మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల ద్వారా కాకుండా వార్డు సభల ద్వారా ప్రజల సమక్షంలో అర్హులను ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా పట్టణంలో పెరిగిన జనాభాకు తగ్గట్టుగా అరకోరా ఇండ్లు కేటాయించకుండా నియోజకవర్గ కేంద్రం స్థాయికి తగ్గట్టుగా ఆలేరు పట్టణంలో మొదటి విడతలో 1000 నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.పట్టణంలో గత 15 సంవత్సరాలుగా అనేక మంది యువకులు వివాహాలు జరిగి అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నారని,అదేవిధంగా ఒకే ఇంటిలో రెండు లేదా మూడు కుటుంబాలు నివాసం ఉండి చిన్న ఇంటి వల్ల అనేక అవస్థలు పడుతున్నారనీ,పట్టణంలో ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే చేపట్టగా దాదాపు ప్రతి వార్డుకు 200 లకు పైగా దరఖాస్తులు వచ్చాయని అందులో అరకొరగా ఇల్లు కేటాయించడం వలన ఎలాంటి న్యాయం జరగదన్నారు.పట్టణ జనాభాకు తగ్గట్టుగా మొదటి దశలో 1000 నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని గత 15 సంవత్సరాల నుండి రేషన్ కార్డులు ఇవ్వకపోవడం రేషన్ కార్డులో కొత్త పేర్లు చేర్చకపోవడం వలన సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవడం కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.వెంటనే అర్హులైన పేదలందరికీ తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మోరిగాడి రమేష్,ముప్పిడి యాదగిరి,బోనగిరి గణేష్,కాసుల నరేష్,రాజేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాడే విద్యార్థి సంఘం ఎస్.ఎఫ్.ఐ

### - మండల కార్యదర్శి కాసుల నరేష్

ఆలేరు డిసెంబర్ 30 (నిజం చెపుతాం)ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రం లోని స్థానిక ఎస్.ఆర్. జూనియర్ కళాశాలలో విద్యార్థుల మధ్య ఘనముగా నిర్వహించడం జరిగింది.ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ స్వాతంత్రం,ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని,స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు.విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ, ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు.నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందన్నారు.దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు.ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి బొనగిరి గణేష్,ఎస్.ఎఫ్.ఐ మాజీ మండల అధ్యక్షులు మాదాని నవీన్,ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కంతి విక్రమ్,కమిటీ సభ్యులు రాజ్ కుమార్,సిద్దార్థ్,కళాశాల విద్యార్థులు



ప్రియాంక,సింధు,ప్రవలిక,సంకీర్తన,వెంకటేష్,రవి,భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు అభినందనీయం

### - డీఎస్పీ రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ డిసెంబర్ 30 (నిజం న్యూస్)మిర్యాలగూడలో వార్షిక తనిఖీలలో భాగంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ను డీఎస్పీ రాజశేఖర్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పోలీస్ కిట్లు, కేసు రికార్డులను పరిశీలించిన డీఎస్పీ, కేసుల పరిష్కారంలో వన్ టౌన్ స్టేషన్ సిబ్బంది కృషిని అభినందించారు.డీఎస్పీ మాట్లాడుతూ, “నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అందరూ సహకరించాలి. రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు. డీజే ఏర్పాట్లకు ఎలాంటి అనుమతులు లేవు. వేడుకలలో భాగంగా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం,” అని హెచ్చరించారు.31వ తేదీన జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం ప్రత్యేక తనిఖీలు చేపడతామని, ప్రభుత్వ నిర్ణయించిన సమయానికి వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లు, మిగతా షాపులు మూసివేయాలని సూచించారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు.అంతేకాక, మిర్యాలగూడ వన్ టౌన్ స్టేషన్ సిబ్బంది ఇటీవల నకిలీ పత్తి విత్తనాలను విక్రయించే ముఠా సభ్యులను అరెస్ట్ చేసి, 260 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను డీఎస్పీ మీడియాకు వెల్లడించారు.మరిన్ని వివరాలకు ప్రజలు పోలీస్ సిబ్బందిని అనుసరించి సహకరించాలని కోరారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

### - చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్
### - పానుగోతు బాలు నాయక్
### ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కరంటోతు రమేష్ నాయక్



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 30, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వెంకం భావి తండా గ్రామానికి చెందిన జాటోతు రవి,తండ్రి తార్య కి సీఎం సహాయక నిధి నుండి విడుదలైన 39,000/-ముప్పై తొమ్మిది వేల చెక్కును చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పానుగోతు బాలునాయక్,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు కరంటోతు రమేష్ నాయక్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పనుగోతు కృష్ణ,వడ్తియా శంకర్,గ్రామ నాయకులు కరంటోతు శక్రు నాయక్,రమావత్ లాలసింగ్,రమవత్ రాజు,కోట,కొర్ర ఘంశ,హాతిరం,కరంతోతు కృష్ణ,సుదీప్,పనుగోతు కిషన్,జగ్రామ్, గోపాల్,రమేష్, సురేందర్,రాములు,గన్నా, చించు,రఘు,పాండు,నవీన్,తదితరులు, పాల్గొన్నారు.

# కుటుంబాల్ని చిద్రం చేసే మందులు చిందులు వద్దు, మారే సంవత్సరాన్ని మంచికోసం ఆహ్వానిద్దాం

### - బేజాడి కుమార్ , ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి

ఆలేరు డిసెంబర్ 30 (నిజం చెపుతాం)కొత్త సంవత్సరం అనగానే తాగాలి తాగి ఊగాలి అనే మనస్తత్వంలోకి నేటి యువత వెళ్ళిపోయిందని,ఆ దారి నుండి పక్కకి వచ్చి నూతన సంవత్సరాన్ని కొత్త ఆలోచనలతో ఆహ్వానించాలని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ యువతరాన్ని కోరారు.డిసెంబర్ 31 పేరుతో దేశంలో వేల కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని,కొత్త సంవత్సరం అంటే ఖచ్చితంగా తాగాలి అనే విదంగా యువతరం మారిందనీ,కష్టపడి పని చేసి ఒకరు,ఇంట్లో అమ్మానాన్నల్ని ఇబ్బంది పెట్టి ఒకరు,ఇంట్లో దొంగతనం చేసి ఒకరు ఇలా వేల రూపాయలు పెట్టి 31 పేరుతో తాగి తందనాలాడుతున్నారని,మద్యం మత్తు సరిపోక యువత డ్రగ్స్ వైపుకు ప్రయానిస్తుందని,పట్నం నుండి పల్లెటూరు వరకూ డ్రగ్స్ గంజాయి చేరిందని,వీటిపై స్పందించాల్సిన వ్యవస్థ చోద్యం చూస్తుందని,దాంతో విచ్చలవిడిగా గంజాయి వినియోగం సాగుతుందని,అది న్యూఇయర్ రాత్రి పేరుతో మితిమీరుద్దని,అలా కాకుండా యువతరం కొత్త సంవత్సరాన్ని తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను ఎలా మెరుగుపరుచుకోవాలని,సమాజాన్ని ఏ విదంగా మంచి వైపుకి మార్చాలనే ఆలోచనలతో స్వాగతం పలకాలని,మధ్యరాత్రి వరకూ తాగి వాహనాలు నడుపుతూ ఇంటికి వెళ్తున్న సందర్భంలో ప్రమాదాలకు గురై చనిపోతున్న ఘటనలు రోజూ చూస్తున్నామని,కొద్ది గంటల మత్తు కోసం ఎన్నో ఏండ్ల భవిష్యత్తుని నాశనం



చేస్కుంటు,కుటుంబాన్ని అంధకారంలోకి నెడుతున్నారని,వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని యువత కొత్త సంవత్సరం అంటే మందు చిందులు పక్కకు త్రోసి,ప్రశాంతంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలని కుమార్ కోరారు.అదే సందర్భంలో 31 పేరుతో ఎలా డబ్బులు దండుకోవాలని చూడడం కాకుండా ప్రభుత్వం నుండి ప్రజలని ముఖ్యంగా యువతరాన్ని కట్టడి చేసే చర్యలు తీసుకోవాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు కేవలం హైదరాబాద్ లేదా ముఖ్య పట్టణాలకే కాకుండా గ్రామాల్లోకి వెళ్లే రోడ్లపై కూడా నిర్వహించాలని,గంజాయి విక్రయం పెరుగుతున్న తరుణంలో దానిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి క్రయవిక్రయ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం



మునుగోడు డిసెంబర్ 30 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొంపల్లి గ్రామానికి చెందిన సంకు నర్సమ్మ స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు సహాయంగా కొంపెల్లి గ్రామానికి చెందిన వెదురే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మెగారెడ్డి మరియు విజేందర్ రెడ్డి పదివేల రూపాయల (10,000/-) ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# యాదాద్రి విమానగోపురం స్వర్ణతాపడం విరాళాల లెక్కలు తేల్చాలి

### - ఈవో న కాంగ్రెస్ పార్టీ పీఏనా
### - బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట,డిసెంబర్30 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియాసమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్యమాట్లాడుతూ.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి దివ్య విమానగోపురం స్వర్ణతాపడానికి గత ప్రభుత్వహాయంతో పాటు ప్రస్తుతం సేకరించిన విరాళాలపై పారదర్శకంగా లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు.బంగారాన్ని స్వాహా చేయాలని ఆలయ ఈవో చూస్తున్నారని తమకు అనుమానం కలుగుతుందని ఆరోపించారు. ఇప్పటి వరకు బంగారు తాపడానికి ఎంత మంది విరాళాలు ఇచ్చారో పేర్ల తో సహా ఎవరెవరు ఎంతెంత ఇచ్చారో పూర్తి వివరాలతో కూడిన ప్రకటనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 125 కేజీల బంగారంతో విమానగోపురాన్ని స్వర్ణ మయం చేయాలని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పించారని ఇందుకు విరాళాలు సేకరించాలని 2022, ఫిబ్రవరి 11వ తేదీన కీలక ప్రకటన చేశారని అన్నారు. ఇందుకు ప్రజలకు భాగస్వామ్యం చేయాలని సంకల్పించారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. కేవలం 60 కేజీలకు కుదించడంతోపాటు దేవస్థాన హుండి నుంచి బంగారం సేకరించడం సరైంది కాదన్నారు. వెయ్యేండ్ల చెక్కు చదరకుండా ఉండాలన్న సంకల్పంతో సీఎం కేసీఆర్ 125 కేజీల బంగారంతో నిర్మించాలని భావిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేవలం 60 కేజీల బం గారంతో స్వర్ణ తాడపం పనులు చేపట్టి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని తాజా ప్రభుత్వం చూస్తుంటే ఇందుకు ఈవో సైతం వత్తాసు పలుకుతున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ దంపతులు కిలో 16 తులాలు, మాజీ మంత్రులు మల్లారెడ్డి రూ.1.50 కోట్లు, సత్యవతి రాథోడ్ నిలువుదోపిడి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్రెడ్డి రూ.50 లక్షలు, జీవన్ రెడ్డి రూ.20 లక్షలతో పాటు ఇతర బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు చాలా మంది విరాళాలు అందజేశారని గుర్తు చేశారు. గతంలోనే దాదాపుగా 60 కిలోల కంటే ఎక్కువ బంగారం సమకూరిందని అన్నారు. సేకరించిన బంగారం ఎక్కడ పోయిందో ఈవో వివరణ ఇవ్వాలన్నారు. స్వామివారి సొమ్ము తింటే మంచిది కాదన్నారు. దేవస్థానానికి ఈవోగా ఉండాల్సిన భాస్కర్రావు కాంగ్రెస్ పార్టీకి పీఏగా మారడని అన్నారు. సంప్రదాయ



వస్త్రాలతో స్వామివారి దర్శానికి రావాలని తెలిపిన ఈవో టీ షర్టు, ట్రాక్ పాయింట్తో ఆలయంలోకి ఎలా వెళ్లడం పట్ల భక్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారని అన్నారు. పార్టీలకతీతంగా స్వామివారి దర్శించుకునే ప్రతి ఒక్కరికి ఒకేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్,సీనియర్ నాయకులు మిట్ట వెంకటయ్య గౌడ్తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే పైన అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలి

### - ప్రభుత్వము స్పందించకపోతే వేలాది మందితో హైవేను దిగ్బంధనం చేస్తాం
### - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా హెచ్చరిక

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 30(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఐటిఐ దగ్గర హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి దాటి 40 గ్రామాల ప్రజలు పోయి రావడానికి తక్షణం అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.లేనిచో వేలాది మందితో హైవేను దిగ్బంధనం (సడక్ బంద్) చేస్తామని హెచ్చరించారు. సోమవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ,పెంచికలపహాడ్, రామకృష్ణాపురం గ్రామ శాఖల ఆధ్వర్యంలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ ఐటిఐ ముందు నిరసన దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ దీక్షలను నర్సింహ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రామకృష్ణాపురం, పెంచికల్ పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు తమ ప్రయాణాన్ని రాకపోకలను భువనగిరి పట్టణానికి ఇతర ప్రాంతాలకు కొనసాగించడానికి అడ్డంగా ఉన్న జాతీయ రహదారిని దాటుతుంటె యాక్సిడెంట్స్ జరిగి తమ ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.భువనగిరి పట్టణం జిల్లా కేంద్రంగా మారిన తర్వాత ప్రజల అవసరాలు పెరిగి రాకపోకలు పెరిగాయని తెలిపారు.అనేక మంది రైతులు తాము పండించిన కూరగాయలను, పాల వ్యాపారులు నిరంతరం భువనగిరి పట్టణానికి తీసుకోవచ్చు సందర్భంలో విద్యార్థులు చదువు కోసం,కార్మికులు,వృత్తిదారులు పనుల కోసం రాకపోకలు ప్రయాణం కొనసాగిస్తున్నారని ఈ సందర్భంలో అండర్ పాస్ లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇప్పటికే 25 మంది పైగా యాక్సిడెంట్స్ ప్రాణాలు పోగొట్టుకున్నారని, 80 మందికి పైగా కాళ్లు, చేతులు విరిగి శత గాత్రులుగా మారారి లక్షలాది రూపాయలు అప్పులు చేసి వైద్యం చేసుకుని పనిచేయని పరిస్థితులలో ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వాళ్లు వెంటనే స్పందించి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని దీనికోసం సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ కార్యక్రమంలో ప్రజలు కలిసి రావాలని నర్సింహ పిలుపునిచ్చారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ...పాలకులు ఎన్నికలప్పుడు ప్రజలను మభ్య పెట్టి ఓట్లు దండుకోవడం గెలిచిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రోడ్డు వేసినాడే నేషనల్ హైవే దాటడానికి తమ గ్రామాలకు పోయి రావడానికి ఇక్కడ అండర్ పాస్ ఏర్పాటు చేయవలసిన అవసరం, ఏర్పాటు చేయించే బాధ్యత ఆనాడు అధికారులకు, ప్రజా ప్రతి నిధులకు, ప్రభుత్వానికి తెలియదా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు బాధ్యత తీసుకొని అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరినారు. సోమవారం రోజు దీక్షలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మాజీ సర్పంచ్ మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య,ఆదర్శ రైతు మందడి సిద్ధారెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, శాఖ కార్యదర్శి సుబ్బురు పోషయ్య,ప్రమాదంలో గాయపడిన బోనగిరి సోమయ్య,బోనగిరి చంద్రమౌళి,పిట్టల కృష్ణయ్య,సుబ్బురు చిన్న బీరు మల్లయ్య, జిట్టి వెంకటరెడ్డి కూర్చోగా ఈ కార్యక్రమానికి మద్దతుగా మాజీ జెడ్పీటిసి సుబ్బూరు బీరుమల్లయ్య,మాజీ ఎంపిటిసి కంచి మల్లయ్య,సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల పట్టణ నాయకులు ఎదునూరి మల్లేశం,కొండా అశోక్, బందెల ఎల్లయ్య,వనం రాజు,అబ్దుల్లాపురం వెంకటేష్,ప్రజా సంఘాల నాయకులు వడ్డబోయిన వెంకటేష్,ఎండి.సలీం, దయ్యాల మల్లేశం,శాఖ కార్యదర్శిలు మచ్చ భాస్కర్,కూకుట్ల కృష్ణ, జిట్ట అంజిరెడ్డి,మాటూరి కవిత,ఆయా గ్రామాలకు సంబంధించిన చింతల




బాలకృష్ణ,జిట్టా బలవంత రెడ్డి,భువనగిరి బాలరాజు,మాటూరి ఎల్లయ్య,చింతల జమ్మయ్య,దంతూరి సత్తయ్య,సిరికొండ వెంకటేష్,ఆకుల ప్రభులింగం,పర్వతాలు,చిన్నం వెంకటేశం,సిలువేరు అశోక్,సుబ్బురు పెద్ద కృష్ణయ్య,సిలువేరు బిక్షపతి,బాల్ద రాములు, దూడల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి



రాజాపేట,డిసెంబర్30 (నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మండల ప్రత్యేక అధికారి సోమవారం ఆకస్మిక తనిఖి చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేపట్టినట్లు దీనిలో మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ తెలిపారు.తనిఖీల్లో భాగంగా అక్కడ స్థానిక వైద్య అధికారి భరత్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి క్యాంపును పరిశీలించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ పరిశీలించి విద్యార్థుల కల్పిస్తున్న సదుపాయాలు త్రాగునీరు, భోజనం మొదలైన వాటిని తనిఖీ చేశారు.వంట సామాగ్రిని మరియు బియ్యం, పప్పు దినుసులు వివిధ ఆహార పదార్థాలనుపరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్,వైస్ ప్రిన్సిపాల్ రాజు తదితరులు ఉన్నారు.

# అమిత్ షాను బర్తరఫ్ చేయాలి





## - వామపక్ష పార్టీల నిరసన

మిర్యాలగూడ డిసెంబర్ 30(నిజం న్యూస్ తెలంగాణ వామపక్ష పార్టీలు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాయి. అంబేద్కర్‌ను అవమానించినందుకు ఆయనను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని వామపక్ష జాతీయ కమిటీలు డిమాండ్ చేశాయి.ఈ నేపథ్యంలో, హైదరాబాద్‌లోని నారాయణగూడ వైఎంసీఏ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎం.సి.పి.ఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి, ఎం.సి.పి.ఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, ఎం.సి.పి.ఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు మేత్రి రాజశేఖర్, పోతుగంటి కాశి, ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు భరత్, ఎం.డి. మోషిన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా, గాదెగోని రవి మాట్లాడుతూ, "అంబేద్కర్‌ను అవమానించడం దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసినట్లే. అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలి" అని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమం ద్వారా వామపక్ష పార్టీలు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, అమిత్ షా ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు కోరారు.

# తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ని కలిసిన గుజ్జరి శ్రవణ్ కుమార్

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 30,నిజంచెపుతాం):తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నిక ఐన జక్కిడి శివ చరణ్ రెడ్డి ని వారి నివాసం వద్ద నారాయణపూర్ మండల ఉపాధ్యక్షులు గుజ్జరి శ్రవణ్ కుమార్ సత్కరించి శుభాకాంక్షలు తెలపారు.వారితో పాటు నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఎన్నిక ఐన అందరినీ అభినందించారు.రానున్న రోజుల్లో యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసి,యువతను యువజన కాంగ్రెస్ లొ భాగం చేయాలని తెలిపారు.



# ఆలేరు లో పరిధి దాటి రోడ్డు మీదకు వచ్చిన షాపులకు చలాన్లను విధించిన ట్రాఫిక్ పోలీసులు



ఆలేరు డిసెంబర్ 30 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సోమవారం నాడు రోడ్డు కు ఇరువైపులా ఉన్న షాప్ ల వారు వారి పరిధి దాటి రోడ్డు మీది వరకు వచ్చిన షాపు లకు చలాన్ లను విధించిన యాదగిరి గుట్ట ట్రాఫిక్ సి.ఐ యలగొండ కృష్ణ. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ రోడ్డు కు ఇరు ప్రక్కల ఉన్న షాప్ లో యజమానులు వారీ పరిధి దాటి ముందు కు రావడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున వారిని హెచ్చరించారు.

# బస్సుల సంఖ్య పెంచాలి

మిర్యాలగూడ డిసెంబర్ 30(నిజం న్యూస్ )నల్గొండ జిల్లాలో ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం అందించాలంటూ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యురాలు మనుల అరుణ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ రోజు మిర్యాలగూడలో ఆర్టీసీ డి.ఎం.కు వినతి పత్రం అందజేయడం జరిగింది. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మిర్యాలగూడ బస్టాండ్ వద్ద సంతకాల సేకరణ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు స్వాగతిస్తున్నాం. అయితే, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, గర్భిణీలు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే నూతన బస్సులు ప్రవేశపెట్టాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో



ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు కంచర్ల ఊర్మిళ, టౌన్ కమిటీ సభ్యురాలు ఒగోటి పూలమ్మ, మండల కార్యదర్శి ధరావత్ మంగ, మండల సభ్యురాలు పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి సమాజ సేవకుడు గాలిపేల్లి కుమార్

## - జిల్లా ప్రజలకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు.

కరీంనగర్ డిసెంబర్30( నిజం చెపుతాం)- కొత్త సంవత్సరాన్ని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుందాం. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు, కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని గాలిపేల్లి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.కుమార్ మాట్లాడుతూ రోడ్డుపై కేక్ కటింగ్,మద్యం సేవించి అల్లర్లకు పాల్పదండి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని కోరారు . యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని చెడు. వ్యసనాలకు బానిస కావద్దని ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని సూచించారు. కరీంనగర్ జిల్లా మండల ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యార్థులకు కంప్యూటర్ సర్టిఫికేట్ పంపిణీ



ఆలేరు డిసెంబర్ 30 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వెంకటరమణ జూనియర్ కళాశాల లో సోమవారం నాడు విద్యార్థులకు కంప్యూటర్ సర్టిఫికేట్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప మాట్లాడుతూ రెండు నెలల పాటు కంప్యూటర్ శిక్షకులు పటేల్ వంశీ రెడ్డి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.విద్యార్థులకు భవిష్యత్తు లో అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా కంప్యూటర్ కోర్సు కోసం ప్రత్యేక తరగతులు కేటాయించామన్నారు.కంప్యూటర్ నైపుణ్యం పొందడం ద్వారా పోటీ పరీక్షలో ఉత్తీర్ణులవడానికి అవకాశం ఉంది.ఇంటర్ ద్వారా చదువు తో పాటు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు.కంప్యూటర్ శిక్షణ కోసం ప్రతి సంవత్సరం అవకాశం ఇవ్వాలని నిర్ణయించామన్నారు.గత కొన్ని సంవత్సరాల నుండి కంప్యూటర్ ద్వారా విద్య,ఉద్యోగ పరీక్ష లు జరుగుతున్న కారణంగా 2024 సంవత్సరం లో విద్యార్థులకు శిక్షణ పూర్తి చేసి సర్టిఫికేట్ లను అందచేశారు.

# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాపోలు వెంకటేశ్వర్లు





మిర్యాలగూడ, డిసెంబర్ 30(నిజం న్యూస్) తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ నూతన ప్రమాణ స్వీకారం మహెూత్సవం నిన్న కర్నాటి గార్డెన్, ధనుంజయ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాపోలు వెంకటేశ్వర్లు మిర్యాలగూడ వాస్తవ్యులు ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా చేనేత రంగ అభివృద్ధిపై చర్చ జరిగింది. చేనేత కార్మికులను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని, కార్మికుల స్థితిగతులపై ప్రభుత్వం పై ఒత్తిడి తేవడమే తన ప్రాథమిక బాధ్యతగా భావిస్తున్నట్లు రాపోలు వెంకటేశ్వర్లు తెలిపారు. పద్మశాలీ సమాజంలో చైతన్యం తీసుకురావడంతో పాటు చేనేత పరిరక్షణ, అభివృద్ధి కోసం సమర్థవంతంగా కృషి చేస్తానని ఆయన అన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడు సదా ముకుంద మాట్లాడుతూ, పద్మశాలీల ఏకీకరణ ద్వారా చేనేత రంగం మరింతగా అభివృద్ధి చెందుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. సమాజ సేవలో అందరూ భాగస్వామ్యం వహించాల్సిన అవసరం ఉన్నదని, కొత్త కమిటీ మరింత శ్రమించి లక్ష్యాలను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, చేనేత కార్మికులు, పద్మశాలీ సంఘ సభ్యులు పాల్గొన్నారు. చేనేత రంగ అభివృద్ధి కోసం తాజా కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని అందరూ ఆకాంక్షించారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన అమ్మాయిని అభినందించిన ఎస్పి




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 30 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా దళితవాడకు చెందిన అమ్మాయికి కరీంనగర్ జిల్లాల్లో ఎంబీబీఎస్ సీటు వచ్చిన సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అభినందించారు బాగా చదువుకొని ఎంబిబిఎస్ పాస్ కావాలని అమ్మాయికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ నెంబర్ గంధం నాగరాజ్ అమ్మాయి తండ్రి మంద ఆంజనేయులు

# నారాయణపురంలో నూతన రెస్టారెంట్ ప్రారంభోత్సవం

## - పాల్గొన్న నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 30,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నారాయణపూర్ చౌటుప్పల్ రోడ్ కు శ్రీ లక్ష్మీప్రసన్న షాపింగ్ మాల్ ఎదురుగా గూడూరు మంజునాథరెడ్డి ఎమ్ 5 మండి బిర్యాని రెస్టారెంట్ ను నూతనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి పాల్గొన్నారు.అనంతరం నిర్వాహకులు ఉప్పల లింగస్వామి గారిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జాక్కిడి మధుసూదన్ రెడ్డి,గూడూరు ఇంద్ర సేన రెడ్డి,సూరపల్లి జోహార్,ప్రశాంత్ రెడ్డి,పాలకూర్ల లింగస్వామి,నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిలు ఉప్పల నాగరాజు,కొండ నవీన్ గౌడ్,అబ్బనగోని వంశీ యాదవ్,చిలువేరు శంకర్,విలేకరులు సికిలామెట్ల ప్రభాకర్,గంగపురం సాయి గౌడ్,సింగం కృష్ణ,మారసాని సాయి, తదితరులు,పాల్గొన్నారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్


ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 30 (నిజం చెపుతాం)జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐ.పి.ఎస్ జిల్లా ప్రజలు సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐ పి ఎస్ జిల్లా ప్రజలకు సూచించారు.నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.డిసెంబర్ 31 రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని,నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని,అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసుల వారి సూచనలు, నిబంధనలు.డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. ఇల్లు,ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం,శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్,గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.బహిరంగ ప్రదేశాల్లో,ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని,వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు



చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు,యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రజలకు సూచించారు.అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ,జిల్లా ప్రజలందరికీ పోలీసు శాఖ తరపున నూతన సంవత్సర శు భాకాంక్షలను తెలియజేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశాలు జారీ

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 30 (నిజం చెపుతాం)సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించటంలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా ప్రజావాణి ఫిర్యాదులతోపాటు సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన ఫిర్యాదులను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో 37 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు,తహశీల్దార్లు, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విరాళాలు సేకరించి ఇవ్వడం అభినందనియం

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 30 (నిజం చెపుతాం)వరద బాధితుల సహాయార్థం వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు సామాజిక బాధ్యతగా,స్వచ్ఛందంగా సేకరించిన విరాళాలు రూ. 6,21,100/- (ఆరు లక్షల ఇరువై ఒక్క వేల ఒక వంద) , ఈ మొత్తాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి పంపించడం జరిగింది. అట్టి విరాళాల వివరాలను ఈ రోజు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతుల మీదుగా బహిర్గతం చేయడం జరిగింది. విరాళాలు సేకరించిన విద్యార్థులను,సహకరించిన ప్రిన్సిపాల్స్ ను,ఈ కార్యక్రమాన్ని రూపొందించిన ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ను జిల్లా కలెక్టర్ అభినందించారు.



# బూరుగడ్డ దేవాలయంలో సుప్రభాత సేవ కార్యక్రమం



హుజూర్ నగర్ డిసెంబర్ 30 నిజం చెపుతాం న్యూస్ బూరుగడ్డ దేవాలయంలోధనుర్మాసం సందర్భంగా 15వ రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, ఆరాధన, మరియు అష్టోత్తర శతనామావళి. గోత్రనామార్చన. సేవా కాలము. ఆరిగింపు. స్వామివారికి. అమ్మవారికి. ఆల్వార్లకు. మంగళ శాసనము. 15వ పాసుర తాత్పర్యం (భావం) దేవాలయం ప్రాంగణంలో పల్లకి సేవ. తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య. తిపిరిశెట్టి హరీష్ కుమార్. మెరిగా కవిత. వేముల నరసింహారావు, కోలకృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు, మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, యరగాని గోపాలం. లింగయ్య.యరగాని పూర్ణ, రాగం లింగయ్య, యరగాని నరసింహారావు, వెంకటేశ్వర్లు, మాడుగుల కనకయ్య, చిన్న మల్లయ్య, వీరస్వామి, ముడుంబై లక్ష్మీ, కొత్త కళావతి, అనసూర్యమ్మ, ఉషారాణి. అరుణమ్మ. పుష్ప. లక్ష్మి, నాగమణి, రూప. స్వాతి. అనుష. సక్కుబాయమ్మ. ఎలమంచమ్మ, సావిత్రమ్మ, నవిత, స్వప్న, మరియుఆలయ సిబ్బందిఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# అట్టహాసంగా తెలంగాణ కొప్పుల వెలమ వార్షికోత్సవం

శేరిలింగంపల్లి, డిసెంబర్ 30 ( నిజం చెపుతాం ) : - నిష్ణాతులైన మేధావులు, ప్రముఖులకు ఘన సత్కారం సమాజానికి సేవలు అందిస్తున్న కొప్పుల వెలమల గౌరవం అందరం ఐక్యతతో ఉండి నిరుపేద కొప్పుల వెలమ అభివృద్ధికి కృషి అన్ని వర్గాలు ఏకమై సమాజానికి సేవలు అందించాలని నిర్ణయం అట్టహాసంగా కొప్పుల వెలమ వార్షికోత్సవం కూనిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కొప్పుల వెలమ రాష్ట్ర అధ్యక్షులు పోల లక్ష్మణ్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కొప్పుల వెలమల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొల్లి రామకృష్ణ, డి.ఎస్.పి తేర్లి శివున్నాయుడు, పారిశ్రామికవేత్త గొల్లు బాబురావు, విద్యాసంస్థల అధినేత నల్ల అప్పల నాయుడు, ఆరోగ్య డైట్ చైర్మన్ డాక్టర్ పూడి లక్ష్మణ్, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ (గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్), గొర్లె వెంకట నరసింహారాజు, సినీ ఎడిటర్ ప్రవీణ్ పూడి, కిరో థెరపిస్ట్ నటుడు దర్శకుడు డాక్టర్ గవిరెడ్డి గౌరీ శంకర్, హైకోర్టు న్యాయవాది పెద్దింటి అనిల్ ముఖర్జీ లను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలకు పూలమాలలు వేసి, శాలువా కప్పి, సన్మాన పత్రాన్ని అందించి సత్కరించారు. ఈ సందర్భంగా కూనిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న కొప్పు వెలమల సంక్షేమానికి తెలంగాణ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం కృషి చేస్తుందని అన్నారు. కొప్పుల వెలమలలో అభివృద్ధి చెందిన వారు కొప్పుల వెలమల్లో నిరుపేదలుగా ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు. వివిధ రంగాలలో అభివృద్ధి చెంది సమాజానికి సేవలందిస్తూ కొప్పుల వెలమల జాతి అవునత్యాన్ని ప్రపంచానికి ఇనుమడింప జేయాలని సూచించారు. సన్మానాన్ని అందుకున్న ప్రముఖులు మాట్లాడుతూ తాము కొప్పుల వెలమల కులంలో జన్మించి కష్టపడి చదువుకొని దేశ విదేశాల్లో సైతం సేవలందిస్తున్నామని అన్నారు. తాము కొప్పుల వెలమల కులంలో జన్మించిన రుణాన్ని తీర్చుకునేందుకు కులంలో ఉన్న నిరుపేదల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరి అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర కాలెండర్ 2025 ను ఆవిష్కరించారు.. రాష్ట్ర సంఘ బాధ్యులు అల్లు వెంకట మల్లీశ్వర రావు, నల్ల బలరాం,



శీరా తవిటి నాయుడు , మద్రాపు సత్యం, తెంటు ముసలినాయుడు, పకీర్ నాయుడు, పప్పల ధనలక్ష్మీ, కొల్లి రమ్య, బంకురు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఈ సంవత్సరమైనా! మిర్చిరైతులు గట్టెక్కేనా...







## - మిర్చి కోతలు ప్రారంభం..

చర్ల డిసెంబర్ 30 (నిజం న్యూస్) మండలంలో అక్కడక్కడ మిర్చి కోతలు మొదలయ్యాయి. ఈ సంవత్సరం తెగుళ్ల బారిన పడకపోవడంతో పంట చేళ్ల కళకళలాడుతున్నాయి. గత సంవత్సరండిసెంబర్ నెలలో జెమినీ వైరస్ ఎర్రనల్లి. తెగుళ్ల బారిన పడి ఎకరానికి 5 నుండి 10 క్వింటాల వరకు దిగుబడులు రావడంతో అధిక పెట్టుబడులు పెట్టిన రైతన్నలు దివాళి తీశారు. ఈ సంవత్సరం మిర్చి పంట కు అనుకూలంగా వాతావరణం ఉండడంతో తెగుళ్ల బారిన పడకపోవడంతో ఎకరానికి10 నుండి15 క్వింటాల వరకు కాపు ఉండడంతో రైతుల కళ్ళల్లో ఆనందం కనబడుతోంది. వాతావరణం ఇలాగే కొనసాగితే 30 నుండి 40 క్వింటాలవరకు దిగుబడులు రావచ్చునని రైతులు తెలిపారు.క్వింటాకురూ 20వేలవరకు ధర పలుకుతే అప్పుల బారి నుండి బయట పడతామని రైతులు చెపుతున్నారు. వాతావరణం ఎలా సహకరిస్తోందో వేసి సూడాల్సిందే..

# అర్హులైన వారికి ఆరు గ్యారెంటీల పథకాలు అందేలా చర్యలు నగేష్ నాయక్



శేరిలింగంపల్లి, డిసెంబర్ 30 ( నిజం చెపుతాం ) :- శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న అదిత్యనగర్ కి చెందిన ప్రజలకి అంత్యోదయ పథకం కి అర్హులు అయిన నిరుపేదల కి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలుకు మధాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి. నగేష్ నాయక్ కాలనీ లో మహిళలు, యువకుల తో సమావేశం ఏర్పాటు చేసి వారినుండి దరఖాస్తులను స్వీకరించి సంభందిత అధికారులకి అందజేసి ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులకు అందేలా శాయశక్తులా కృషి చేస్తామని ఈ సందర్భంగా నగేష్ నాయక్ తెలిపారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా నూతనంగా ఎన్నికైన డి. నగేష్ నాయక్ ను ఆదిత్యనగర్ కి చెందిన మహిళలు,యువత శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మునాఫ్, రహీమ్, హనీఫ్, చాంద్, హస్సన్, షమీ,ఫాతిమా, పెద్ది శెట్టి ప్రసాద్ లు పాల్గొన్నారు

# బంధనలు అతిక్రమించొద్దు..- సీఐ.రాజు వర్మ



చర్ల డిశంబర్30 (నిజం న్యూస్ )నూతన సంవత్సరం వేడుకలు సంతోషాల మధ్య ప్రతి ఒక్కరు జరుపుకోవాలని నిబంధనలు అతిక్రమించొద్దని సిఐ రాజు వర్మ సూచించారు ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం,నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం.వాహనాలు ఇష్టానుసారంగా వేగంగానడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. అన్నారుప్రభుత్వ,ప్రవేట్ ఆస్తులపై,రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టినా, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం మని అన్నారు మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారున్యూ ఇయర్ వేడుకలలో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించిన కఠిన చర్యలు తప్పవనితెలిపారుమద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలి. మైనర్లకు మద్యం అమ్మకూడదు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందిమైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేయడంజరుగుతుందని తెలిపారుపై అంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయన్నారు వేడుకలను ప్రజలు,యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేసారు.అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ ఛర్ల ప్రజలందరికీ ఛర్ల పోలీస్ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు.తెలిపారు

# ఏఐసీసీ సభ్యుడితో శ్రీశైలం యాదవ్ భేటీ



శేరిలింగంపల్లి, డిసెంబర్ 30 ( నిజం చెపుతాం ) : - ఏఐసీసీ సభ్యుడు, అగ్ర నేత రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు, ఆలిండియా మాజీ జాతీయ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సంతోష్ కుమార్ కోల్కొండను జూబ్లీహిల్స్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మారమోని శ్రీశైలం యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. యూత్ కాంగ్రెస్ కార్యాచరణపై సుదీర్ఘ చర్చ చేసి పలు కీలకమైన అంశాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ గారు మాట్లాడుతూ.. శ్రీశైలం యాదవ్ కి అండగా ఉంటానని, భవిష్యత్తు రాజకీయాల్లో సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సంతోష్ కుమార్ కి శ్రీశైలం యాదవ్ శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# నెహ్రూ కప్ లో చింతూరు, కుంట జట్ల విజయం



భద్రాచలం డిసెంబర్ 30 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో తాళ్లూరి భారతీదేవి స్మారక 29 వ నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో మంగళవారం నాడు చింతూరు లెవెన్, కుంట జట్లు విజయం సాధించాయి.ముందుగా ఉదయం చింతూరు లెవెన్ జట్టు, భద్రాచలం బెస్ట్ క్రికెట్ అకాడమీ జట్టుపై 17 పరుగుల తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన చింతూరు లెవెన్ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 110 పరుగులు చేశారు.111 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన బెస్ట్ క్రికెట్ అకాడమీ జట్టు 15వ వార్లలో 7 వికెట్లు కోల్పోయి 93 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది.మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో బీట్ లెవెన్ భద్రాచలం జట్టుపై కుంట లెవెన్ జట్టు 33 పరుగులు తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన కుంట లెవెన్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసింది. 152 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన బీట్ లెవెన్ జట్టు 14 ఓవర్లలో 118 పరుగులు మాత్రమేసాధించిఓటమిపాలయ్యారు.కుంట లెవెన్ జట్టులోని చందర్ నాయక్ 7 ఫోర్లు 1 సిక్స్ సాయంతో 35 బంతుల్లో 52 పరుగులు చేశారని నెహ్రూ కప్ టోర్నమెంట్ ఫౌండర్లు తోట మల్ల బాలయోగి, వాతాడి దుర్గాఅశోక్ ,నిర్వాహక అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాసరావు, కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కోశాధికారి కుంచాల సదానందం, టోర్నమెంట్ కన్వీనర్ ఎస్ కే సలీం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, సభ్యులు బాలమురళి, ఉదయ్, విద్యాసాగర్ లు తెలియజేశారు.

# “కలెక్టర్ ఆఫీస్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయండి



## - బస్ చార్జీలను పునరుద్ధరించండి.చంద్రకాంత్ నాయక్

భద్రాచలం డిసెంబర్ 30 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి జిల్లా సమికృత కార్యాలయాల భవనం, కలెక్టర్ ఆఫీస్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని, అలాగే అక్కడ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, విధిలు నిర్వహించే ఉద్యోగులు నిత్యం అర్. టి. సి బస్సులో ప్రయాణం చేస్తారు. అక్కడ సరైన బస్ స్టాప్ లేకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.అలాగే భద్రాచలం, మణుగూరు వైపు నుండి కలెక్టర్ ఆఫీస్ వద్ద దిగాల్సిన ప్రయాణికులు కోత్తగూడెం టికెట్ తిసుకోవాల్సివస్తుంది. అలాగే కోత్తగూడెం పైపు నుండి కలెక్టర్ ఆఫీస్ వద్ద దిగాల్సినప్రయాణీకులు పాల్వంచటికెట్తీసుకోవాల్సివస్తుంది. కనుక టికెట్ ను కెవలం నవభారత్ వరకు మాత్రమే చార్జీ చేసి కలెక్టర్ ఆఫీస్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని, భద్రాచలం వాసి యువ రాజీకీయ నాయకులు, గిరిజన సంఘ నాయకులు, లా విద్యార్ది అయిన చంద్రకాంత్ నాయక్ , రాష్ట్ర అటవీ అభివృద్ధి చైర్మన్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్యచే భద్రాచలం డిపో మేనేజర్ కి సిఫార్సు చేయించారు. దీని పై అర్.టి.సి వారు సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

# విద్యార్థి పోరాటాల వేగు చుక్క- ఎస్ఎఫ్ఐ...

## - మా దేహం ముక్కలైన.. ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం -ఎస్ ఎఫ్ ఐ.

భద్రాచలం డిసెంబర్ 30 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎస్ఎఫ్ఐ 55 వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించిన.ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్. భూపేందర్. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ, జూనియర్, డిగ్రీ కాలేజ్ , నందు ఎస్ఎఫ్ఐ 55 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణ నాయకులు రవీంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యస్. భూపేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని వారు అన్నారు .స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30వ తేదీన కేరళ రాష్ట్రం లోని త్రివేంద్రం ప్రాంతంలో అధ్యయనం- పోరాటం' అను నినాదంతో స్వాతంత్రం, ప్రజా స్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యుల తో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందనీ. అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలు పెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటి కీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటి కి , మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ, శాస్త్రియ విద్యా విధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తు లో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో , ముందుకు పోతుందని తెలిపారు. విద్యార్థుల సమస్య లే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు, నాటి నుండి నేటి వరకు విద్యారంగ సమస్యల పై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని దేశంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యా సంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడం లో విఫలమైందన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ కూడా ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశం లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని విద్యారంగ సమస్యలను బాగు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర, చందు వర్ధన్, ప్రశాంత్,




కార్తీక్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాల నిర్మాణాన్ని కలెక్టర్ ఐటిడిఏ పీఓ సందర్శించాలి



**- నాసిరకం ఇసుక వినియోగంపై విచారణ జరిపించాలి**

**- ఆదివాసీ సంఘాల నాయకులు**

చర్ల,డిసెంబర్ 30(నిజం న్యూస్)మండల పరిధిలో నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటిడిఏ పీఓ లు సందర్శించాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర నాయకులు ఇర్ప రాజు డిమాండ్ చేశారు.ఇందులో భాగంగా సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. 40 కోట్ల రూపాయలతో నిర్మిస్తున ఏకలవ్య పాఠశాల నిర్మాణంలో నాసిరకం ఇసుకను వినియోగిస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రభుత్వ కట్టడాలకు అర్థరాత్రుల్లో ఇసుకను తోలించడం ఏంటని ఆయన ప్రశ్నించారు.ఆదినుండి నాసిరకమైన వినియోగిస్తున్నారనే ఆరోపణలు వచ్చినప్పటికీ అధికారులు నోరు వినకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటన్నారు.ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి నాసిరకం ఇసుక వాడకంపై తెలంగాణ ఆదివాసీ విద్యార్థి జేఏసీ నాయకులు ఇర్ప ప్రకాష్ దోర,ఇర్ప వరప్రసాద్ లు కలెక్టర్ కు లేఖ రాశారు. ఏకలవ్య పాఠశాల నిర్మాణంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.అధికారుల స్పందించి నిజానిజాలు నిగ్గు తేల్చాలని కోరారు

# మేడిపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**- ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,**

**- వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 30 ( నిజం చెబుతాం)మేడిపల్లి విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొన్నారు. తుంగతుర్తి రవి ప్రసంగిస్తూ, విశ్వ బ్రాహ్మణ సంఘం సమాజ అభివృద్ధికి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. నూతన క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా విశ్వ బ్రాహ్మణ సంఘాల ఆచారాలు, సంస్కృతిని కొత్త తరాలకు పరిచయం చేయడం అనేది ఒక గొప్ప ప్రయత్నమని కొనియాడారు.ఈ కార్యక్రమం లో మేడిపల్లి వీరాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ జంగచారీ, విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు, మేడిపల్లి మండల వివిధ కుల సంఘాల నాయకులు, పలు కాలానిల అధ్యక్షులు మరియు

# వంశి రోజుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




**- వంశరాజుల సంక్షేమానికి కృషి చేస్తా**

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 30 ( నిజం చెబుదాం )వంశారాజుల సంక్షేమానికి కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.రామంతపూర్ వంశరాజుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మానం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వంశ రాజులు ఆర్థికంగా, రాజకీయపరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు, వంశరాజుల సంఘం రాష్ట్ర నాయకులు పాయసం గోపాల్ బాలు, అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వీరాస్వామి, బాల చందర్, ఆంజనేయులు, శ్రీనివాస్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సోషల్ టాలెంట్ టెస్టులు




కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ డిసెంబర్ 30నిజాంసాగర్ మండలంలో సోమవారం మండలస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌ను నిజాంసాగర్, మహ్మద్‌నగర్ ఎంఈవోలు తిరుపతి రెడ్డి, అమర్‌సింగ్ ప్రారంభించారు. మల్లూరు, నిజాంసాగర్, అచ్చంపేట జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాంచందర్, ఉపాధ్యాయులు సమత, శైలజ, గౌస్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను మంత్రివర్గం నుండి తొలగించాలి

**- చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలి**

**- వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన**



భద్రాచలం డిసెంబర్ 30 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను తక్షణమే మంత్రివర్గము నుండి తొలగించాలని, అతనిపై కేసు నమోదు చేయాలని వామపక్ష పార్టీలు సిపిఎం,సిపిఐ,సిపిఐ (ఎంఎల్ మాస్ లైన్) ల ఆధ్వర్యంలో ప్ల కార్డులు చేతబూని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, సిపిఐ పట్టణ నాయకులు మా రెడ్డి శివాజీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు సాయి లు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచం ముందు ఉంచిన మహా మేధావి, బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల కేంద్రంలోని బిజెపికి గాని ఆ నాయకత్వానికి గాని ఏమాత్రం గౌరవం లేదని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించని ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో బిజెపి ప్రభుత్వం పరిపాలన సాగుతోందని, రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్, బి జె పి లు ప్రయత్నిస్తున్నాయని అందులో భాగంగానే రాజ్యాంగం, రాజ్యాంగంను రచించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పట్ల బిజెపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కులాల పేరుతో, మతాల పేరుతో భారత ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసి రాజకీయంగా లబ్ధి పొందాలని బిజెపి ఆర్ఎస్ఎస్ లు కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై హోం మంత్రిగా బాధ్యతలలో ఉన్న అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయటం అభ్యంతరకరమని, తక్షణమే అమీషాను భర్త్ రఫ్ చేయాలని, ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ నోరు విప్పాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడి కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు డి సీతాలక్ష్మి, ఎన్ నీలావతి, యు జ్యోతి, ఎన్ నాగరాజు, కుంజా శ్రీనివాస్, అజయ్ కుమార్, చాట్ల శ్రీను, ధనకొండ రాఘవయ్య, కోరాడ శ్రీనివాస్, మచ్చా రమా, సక్కుబాయి,రాధ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల పట్ల వార్డెన్, హెచ్. ఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.**

భద్రాచలం డిసెంబర్ 30 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గిరిజన గ్రామాలలో ఉదయం పూట దట్టమైన పొగ మంచు కమ్ముకుంటున్నందున గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో చదివే గిరిజన విద్యార్థినీ విద్యార్థుల పట్ల వార్డెన్, హెచ్ఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉదయం పూట పిల్లలు బయటికి వచ్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారుల కు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారుఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, మరియు జీవనోపాధి పెంపొందించు కోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుటకు శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, మరియు కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, ఒంటరి మహిళ లకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు, పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. కామేపల్లి మండలం గోవిందరావుపేట గ్రామం కు చెందిన జీవన్ రావు ఫ్యాకల్టీ ఉద్యోగం ఇప్పించుట కొరకు, ఆళ్లపల్లి మండలంకు చెందిన లక్ష్మీనారాయణ బోరువెల్ ఇప్పించుట కొరకు, కొత్తగూడెం కు చెందిన వసంత జీవనోపాధికి ఉద్యోగం ఇప్పించుట కొరకు, టేకులపల్లి మండలం చెందిన గ్రామస్తులు త్రీఫేస్ కరెంట్ తమ పొలాలకు ఇప్పించుట కొరకు, చంద్రుగొండ మండలం కు చెందిన నరేష్ పోడు పట్టాలు ఇప్పించుట కొరకు, అశ్వరావుపేట మండలం లచ్చి గూడెం కి చెందిన జోగారావు సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, కరకగూడెం కు చెందిన వెంకన్న పెళ్లిళ్లకు డెకరేషన్ సామాన్లు ఇప్పించుట కొరకు అర్జీలు పెట్టుకున్నారని అని అన్నారు.గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏవో సున్నం రాంబాబు, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్ ,ఏపీఓ పవర్ ఏఇ మునీర్ పాషా, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, కొండరెడ్ల విభాగం అధికారి మనిధర్, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన, నరేందర్, జోగారావు, నవ్య శ్రీ, మమత తదితరులు పాల్గొన్నారు.



# కాలభైరవ ఆలయంలో సోమావతి అమావాస్య పూజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 30 ( నిజం చెబుతాం ఉప్పల్ బాగాయత్ లో స్వయంగా వెలిసిన కాలభైరవ స్వామి ఆలయం నందు సోమావతి అమావాస్య సందర్భంగా కాలభైరవ అభిషేకము హోమ కార్యక్రమాలు జరిగాయి అభిషేకం కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు అన్య బాలకృష్ణ జెట్ట కిషోర్ నిరంజన్ గుడి మధుసూదన్ రెడ్డి హోమం కార్యక్రమంలో 15 జంటలు పాల్గొన్నట్టుగా ఆలయ కమిటీ తెలియజేసింది, అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 2000 ఇది భక్తులు పాల్గొన్నట్టుగా తెలిపారు, ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు రామకృష్ణ శర్మ నగేష్ కమిటీ సభ్యులు కంచం మీద శివయ్య కమ్మ లక్ష్మణ్ షామీర్పేట్ వినోద్ రెడ్డి రమాకాంత్ రెడ్డి నిదన కవి సుధాకర్ పొట్లూరు ఉపేందర్ ఈగ సంతోష్ వేలూరు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు





# సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 ( నిజం న్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్ దగ్గర సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె సోమవారానికి 19వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని మేము సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి పిలుపు లేదని అయినా మేము సమ్మె కొనసాగిస్తామని మేము గత రెండు దశాబ్దాలుగా సమగ్ర శిక్షలో అతి తక్కువ జీతంతో పనిచేస్తున్నామని మమ్మల్ని విద్యాశాఖలో విలీనం చేసి మాకు ఉద్యోగ భద్రత కల్పించి అందరిని బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు. అంతవరకు అందరికి పే స్కేల్ అందించాలి,ప్రతి ఉద్యోగికి 10 లక్షల జీవిత భీమా,10 లక్షల ఆరోగ్య భీమా,25 లక్షల రిటర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి,ప్రభుత్వ ఉద్యోగికి అందించినట్టు సెలవులు ఇవ్వాలని మేము సమ్మె చేస్తున్నామని ఇప్పటికైన ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి మా డిమాండ్లను నేరవేర్చాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




**అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారని సమగ్ర శిక్ష ఉద్యోగులు అరెస్ట్ ::**

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేయడానికి సోమవారం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ ముట్టడికి సమగ్ర శిక్ష ఉద్యోగులు వెళ్తున్నారనే ముందస్తు సమాచారం తో నారాయణపేట జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఎక్కడికక్కడ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించి సొంత పూజ కత్తుపై విడుదల చేశారు.దీనిపై సమగ్ర శిక్ష ఉద్యోగులు స్పందిస్తూ మా రాష్ట్ర కమిటీ అసలు అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇవ్వలేదని మమ్మల్ని అక్రమంగా నిర్బనిదించారని వాపోయారు.

# ఆనందోఉత్సహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని

**- వేడుకల పేరుతో చట్టాన్ని ఆక్రమిస్తేకఠిన చర్యలు తప్పు...ఎస్సై వీరబాబు**

ఊర్కొండ డిసెంబర్ 30 నిజం చెపుతాంకేసులు నమోదైతే తిప్పలు తప్పవు.. పోలీసుల సూచనలు నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం10 ముఖ్యమై కొత్త సంవత్సరం వస్తుంది. ఘనంగా వేడుకలు నిర్వహించుకోవడానికి యువత సిద్ధం అవుతోంది. అయితే.. వేడుకలు సజావుగా నిర్వహించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే.. చర్యలు తప్పవని వార్నింగ్ ఇస్తున్నారు. వేడుకలకు సంబంధించి 10 సూచనలు చేశారు.పోలీసుల సూచనలునూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పోలీసులు స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే.. చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా, ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత న్యూ ఇయర్ పేరుతో కేసుల్లో చిక్కుకోవద్దని పోలీసులు స్పష్టం చేశారు. కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 1.నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు. డీజేలు, మైకుల సౌండ్ పెంచి ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు. 2.ముఖ్యంగా యువత జాగ్రత్తగా ఉండాలి. కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయి. ఉన్నత చదువులు, ఉద్యోగాల విషయం సమస్యలు వస్తాయి. 3.శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి. ఎలాంటి సమస్యలకు తావివ్వొద్దు. ప్రమాదాలకు దూరంగా ఉండాలి. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా వేడుకలు నిర్వహించుకోవాలి. 4.31వ తేదీ రాత్రి 10 గంటల నుంచి స్పెషల్ డ్రంకన్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తాం. పట్టుబడ్డ వారిపై కేసులు నమోదు చేసి బైండోవర్ చేస్తాం. 5.రాత్రి 12 గంటల వరకు వైన్స్, ఒంటిగంట వరకు బార్లు, రెస్టారెంట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వీటి నిర్వాహకులు సమయపాలన పాటించాలి. ప్రజలు త్వరగా ఇళ్లకు చేరుకోవాలి. 6.గంజాయి, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు సేవించేవారిపై నిఘా ఉంటుంది. ఎప్పటికప్పుడు టెస్టింగ్ కిట్ల ద్వారా తనిఖీలు నిర్వహిస్తాం. పట్టుబడితే.. కఠిన చర్యలు ఉంటాయి. 7.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెంట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే.. చర్యలు తప్పవు. 8.మఫ్టీ, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు నిత్యం గస్తీ నిర్వహిస్తారు. యువత గుంపులు గుంపులుగా తిరగొద్దు. ఎలాంటి న్యూసెన్స్ క్రియేట్ చేసినా కేసులు తప్పవు..యువతులు, మహిళలను వేధించేవారిపై చర్యలు తప్పవు. షీ టీమ్స్ నిత్యం నిఘా ఉంచుతాయి. ఎవరైనా వేధింపులకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. 10.మైకులు, డీజేలు, ఆర్కెస్ట్రాలు, బాణాసంచా పేల్చడంపై నిషేధం ఉంది. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం. ప్రజలు సహకరించి ప్రశాంతంగా వేడుకలు నిర్వహించుకోవాలి.. అని ఉర్కొండ ఎస్సై వీరబాబ సూచించారు.



# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్.**
**- ప్రజావాణికు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దు.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 ( నిజం న్యూస్)ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ 39 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి, కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, ఏవో జయసుధ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ పద్మశాలి సంఘం వైకుంఠధామా స్థల సేకరణకు నా పూర్తి సహకారం అందిస్తా




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 30 ( నిజం చెబుతాం )చిల్కానగర్ డివిజన్ లోని భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు సకినాల ప్రసాద్ ,బెజగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ గారికి డివిజన్ లో నీ పద్మశాలి సంఘానికి వైకుంఠ ధామం కొరకు స్థల సేకరణ విషయంలో పూర్తి సహకారం ఉండాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది అనంతరం పద్మశాలి సంఘం సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ తో మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ ఆధ్వర్యంలో అన్ని కులాల వైకుంఠధామాలకు నిధులు కేటాయిస్తూ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తూ అభివృద్ధి లో తనదైన మార్కు వేసుకున్నారని ప్రశంసిస్తూ పద్మశాలి సంఘానికి సంబంధించిన 674 కుటుంబాలకి వైకుంఠధామం లేదని వైకుంఠ దామం కొరకు స్థల సేకరణ విషయంలో వారి పూర్తి మద్దతు పద్మశాలి సంఘానికి ఉండాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజల ఆశీస్సులతో డివిజన్ కార్పొరేటర్ గా అవకాశం కల్పించిన ప్రతి ఒక్క కుల సంఘం వారికి వైకుంఠధామాల కొరకు ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ , నిధులు కేటాయించి అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలుపుతూ, డివిజన్లోని భక్త మార్కండేయ పద్మశాలి సంఘం కొరకు వైకుంఠధామం స్థల సేకరణ విషయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి వీలైనంత త్వరలో వైకుంఠధామానికి ప్రభుత్వ స్థల కేటాయింపు విషయంలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోకుండా జగన్, బింగి శ్రీనివాస్, మరియు చిల్కానగర్ డివిజన్ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు నాగార్జున, దాసరి శ్రీనివాస్, దేవసాని బాలచందర్, సామల నాగరాజు ,నర్సింగ్ రావు, అంజయ్య ,రమేష్ ,పాముల ఆంజనేయులు, చందు, కృష్ణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, పాముల బాలకృష్ణ ,చంద్రశేఖర్ మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రిస్టమస్ వేడుకలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 30 ( నిజం చెబుతాం)రామంతాపూర్ యాదవ్ సంఘము లో రామంతాపూర్ పాస్టర్స్ అసోసియేషన్ అద్వర్యం లో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్టమస్ పండగ అంటే ప్రేమను పంచే పండగ అని అన్నారు.మానవ సంబంధాలు కొరవడుతున్న ప్రేమను ,క్షమాపణ అనే గుణం తో తిరిగి భూమి పై పుననారుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్. ఎం .రవీందర్ రెడ్డి,పాస్టర్ జి జాన్ ముల్లర్ డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,ఆకారపు అరుణ్ పటేల్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,ఉపేందర్ రెడ్డి ,నామ్ రాజ్ రెడ్డి ,జలీల్ పాషా ,ఉదయ్ భాస్కర్ గంగపుత్ర , సతీష్ గౌడ్ ,మీటు గౌడ్ భాస్కర్ , సాయి యాదవ్ ,చింటు ,అరుణ్ సాయి ,నాసు రమేష్ ,షకీల్ పాస్టర్. ఏ కిరణ్ పాస్టర్ ఎస్ ఇజ్రాయెల్ పాస్టర్.బి .జై పాల్ పాస్టర్. సిహెచ్ జాషువ పాస్టర్ బి శామ్యూల్ సజన్ పాస్టర్ కె ఎస్ ప్రకాశ్ పాస్టర్. ఎం చంద్రమోహన్ పాస్టర్ మనోజ్ పాస్టర్ సురేష్ పాల్ పాస్టర్.కె జె ఇమ్మనుయాల్ ,పాల్గొన్నారు

# ఐ ఎల్ యూ పి రోడ్డు అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలి



నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 30(నిజం న్యూస్ ) వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని వరంగల్ రోడ్డు వెంచర్ లో గ్రీన్ ల్యాండ్ అనుకొని ఉన్న 695/సి సర్వే నెంబర్ గల,ఐ ఎల్, యు, పి,రోడ్డును ఆక్రమించి నిర్మాణాలను చేపడుతున్నారు, ఇట్టి అక్రమ నిర్మాణం వల్ల వరంగల్ రోడ్డు నుండి నెక్కొండ రోడ్డు ను కలిపే మార్గం పూర్తిగా అక్రమనకు గురవుతుంది, దారి అనేది ప్రశ్నార్థకంగా మారింది , దీని మీద స్థానికులు ఆందోళన చెందుతున్నారు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్పందించి సదరు, నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అక్రమ వెంచర్ల నిర్మాణాలను నిలిపివేయాలని, ప్రజలు స్థానికులు కోరుచున్నాను

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన,పోలీస్ కమిషనర్ శ్రీనివాస్





నిజం చెపుతాం. రామగుండం డిసెంబర్ 30. రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్,పోలీస్ శాఖ తరపున రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రజలందరికీ "నూతన సంవత్సర శుభాకాంక్షలు" తెలిపారు.ప్రజలు డిసెంబర్ 31 వేడుకలు శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలి.31వ తేది రాత్రి 10 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తాము.డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైయిండోవర్ చేయడం జరుగుతుంది : పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపియస్,రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 వేడుకలు ప్రజలు ప్రశాంతవంతమైన, శాంతియుత వాతావరణం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ..ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఇబ్బందులు కలగా కుండా ప్రమాదాలకు దూరంగా ఉంటూ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలు సూచనలు చేస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్ఫోర్స్,క్రైమ్,షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో ప్రమాదల నివారణకు,అక్రమ సిట్టింగులు, ఆరుబయట మద్యం సేవించడం,గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేదింపులకు గురి చేస్తూ,ఇబ్బందులను పెట్టే వారిపై ఎప్పడికప్పుడు పర్యవేక్షణతో పాటు, పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు.ముఖ్యంగా ఈ.. వేడుకలను ప్రజలు ఆర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని.ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని, అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు, సెక్యూరిటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని అన్నారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.ఆర్కెస్ట్రా,డి.జే లు, మైకులు ఉపయోగించడం, బాణసంచా నిషేధం. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు.మద్యం దుకాణాలు,వైన్ షాప్స్,బార్స్,రెస్టారెంట్స్ ప్రభుత్వ%శీ% అనుమతించిన సమయపాలన పాటించాలి.31వ తేది, రాత్రి 10 గం. నుండి, స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తాము. ప్రధానంగా ..ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా మద్యం మత్తులో వేగంగా వాహనాలు నడపడం,రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే అలాంటి వారిని అదుపులొకి తీసుకుని,వాహనం సీజ్ చేయడం,జరిమానా, లైసెన్స్ రద్దు చేయడం, బైయిండోవర్ లాంటి చట్టపరమైన చర్యలు తీసుకోబడును.ట్రిబుల్ రైడింగ్,రాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్,హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే కూడా చట్ట పరమైన చర్యలు తప్పవు.ముఖ్యంగా యువత పై ఏదైనా కేసు నమోదు ఐతే భవిషత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర దేశాలకు వెళ్ళుటకు వీసాలు లాంటివి ఇవ్వబడవు కావున యువత గమనించగలరు. మద్యానికి దూరంగా ఉండాలి తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త, పర్యవేక్షణ ఉండాలి. అందరు బాధ్యతయుతంగా వ్యవహరించాలి.వేడుకల్లో అపశృతులు జరగకుండా వాహన తనిఖీలు,పెట్రోలింగ్, పికెట్స్,మఫ్టీ టీమ్స్, ముఖ్యమైన కూడలిలలో సి సి కెమరాలు ఏర్పాటు లాంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలి.న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్,గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా,కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా,చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# ఉప్పరపల్లి గ్రామం వద్ద తుపాకీ పట్టుకొని తిరుగుతున్న నిందితుల అరెస్ట్

**- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి. డిసెంబర్ 30,( నిజం న్యూస్)2020 వ సంవత్సరంలో ఒక గంజాయి కేసులో మహబూబాబాద్ జిల్లా చింతపల్లి గ్రామానికి చెందిన ఆదం గోపి రాజస్థాన్ కి చెందిన ప్రవీణ్ భారతి, లు రాజమండ్రి జైలుకు వెళ్లగా, అక్కడ వీరికి కేరళకు చెందిన జయరామ్ ఒడిస్సా కు చెందిన చంద్రశేఖర్లు పరిచయం అయ్యారు. ఒడిస్సా కు చెందిన చంద్రశేఖర్ తో జయరామ్ తన బిజినెస్ పరంగా ఒక తుపాకీ కావాలని అడగగా, చంద్రశేఖర్ అందం గోపిని అడిగాడు. గోపి రాజస్థాన్ కు చెందిన ప్రవీణ్ భారత్ కి చెప్పగా అతడు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఇమ్రాన్ ఖాన్ వద్ద గోపికి ఒక తుపాకీ రెండు తూటాలు ఇప్పించాడు. తరువాత చంద్రశేఖర్ అట్టి తుపాకీ వద్దని చెప్పగా దానిని అమ్మడానికి వారు తమ వద్ద ఉన్న కారు టీజీ 25 టి 0335 లో తుపాకీని పెట్టుకొని తిరుగుతున్నారు. నిన్నటి రోజు న 19-12 -2024. రోజున సాయంత్రం 6 గంటల సమయంలో కేసముద్రం పోలీసులకు వచ్చిన నమ్మదగిన సమాచారం ప్రకారం కేసముద్రం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక కారును పోలీసులు ఆపి చెక్ చేసి వారి వద్ద నుండి ఒక తుపాకీ, రెండు తూటాలు, నలుగురు వ్యక్తులను పోలీసు వారు పట్టుకొని వారిని పంచుల సమక్షంలో విచారించగా వారు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఇమ్రాన్ ఖాన్ వద్ద ఒక తుపాకిని రెండు తూటాలు కొనుగోలు చేసిన దానిని ఇక్కడ ఎవరికైనా ఎక్కువ ధరకు అమ్ముదామని తమ దగ్గరలో ఉన్న కారులో పెట్టుకుని తిరుగుతున్నామని చెప్పారు. తాము కేసముద్రం మండలంలోని వీర రెడ్డి పల్లి లో ఒక కిరాణా షాపులో దొంగతనం. నెక్కొండ మండలంలోని రెడ్డవాడ దగ్గరలోని తండాలో మేకల దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. వారి నుండి దొంగిలించిన సొత్తు రికవరీ చేయనైనది. ఈ కేసులో మిగిలి న నిందితులను కూడా త్వరలో పట్టుకుంటామని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య తెలిపారు. ఈ కేసును మహబూబాబాద్ రూరల్ సిఐ విచారణ జరుపుకున్నారు. ఈ కేసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు, సిసిఎస్ఐ తాహెర్ బాబా గార్లను పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అరెస్ట్ అయిన నిందితులు. ఏ 1) అందం గోపి, తండ్రి, వెంకన్న, వయసు 29 సంవత్సరములు, కుల%శీ%, గౌడ, వరంగల్, కార్ డ్రైవర్, సీరోలు మండలం చింతపల్లి గ్రామం లో (మూడు దొంగతనాలు నాలుగు గాంజా కేసులలో ఇతను నిందితుడు)ఎ2) గోసామి ప్రవీణ్ భారతి, తండ్రి ఆర్క భారతి, వయస్సు 28 సంవత్సర ములు. కులం, భారతి, వృత్తి కూలీ, గ్రామం అహోర్, మండలం జాలోర్ డిస్ట్రిక్ట్, రాజస్థాన్ స్టేట్. (ఒక గాంజా కేసులో నిందితు డు) %ూ%3) మాధవ పెద్ది శ్రీకాంత్ రెడ్డి, తండ్రి, అశోక్ రెడ్డి, వయసు 40 సంవత్సరాలు, వృత్తి, వ్యవసాయం, గ్రామం, పెనుగొండ ,కే సముద్రం మండలం. ఏ4) దొంతగాని సందీప్, తండ్రి, వెంకన్న ,వయస్సు 27 సంవత్సరాలు, కులం గౌడ, వృత్తి వ్యవసాయం, చింతపల్లి గ్రామం, ( ఒక గాంజా కేసులో నిందితుడు), ఏ5 )మెరుగు సిద్ధార్థ, తండ్రి, రవి, వయస్సు 20 సంవత్సరాలు, బట్టుపల్లి గ్రామం, వరంగల్. ఏ6) ఇమ్రాన్ ఖాన్ రాజస్థాన్ స్టేట్. స్వాధీనపరుచుకున్నవి. ఒక తుపాకి, రెండు తూటాలు, ఒక కారు, 5 మొబైల్ ఫోన్లు. పట్టుకున్నామని ఎస్ పి సుధీర్ రామ్నాథ్ కేక తెలిపారు. అలాగే మహబూబాబాద్ జిల్లా సంవత్సర వార్షిక క్రైమ్ రేట్లను కూడా ఎస్పీ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30,( నిజం న్యూస్).ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ)కె.వీరబ్రహ్మాచారి. సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం ఆదేశాల్లో జారీ చేశారు. ఈ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నెల్లికుదురు మండలం, మదనతుర్తి గ్రామానికి చెందిన బి.రజిని కుమార్, తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడను అని ఏదైనా ఉపాధి అవకాశం కల్పించాల్సిందిగా దరఖాస్తు చేశారు.మహబూబాబాద్ పట్టణంకు



చెందిన గాండ్ల ముత్తయ్య, తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు.ఇనుగుర్తి మండలం , చిన్న ముప్పారం గ్రామానికి చెందిన దేవి, తనకు రుణమాఫీ వర్తింపచేయాలని దరఖాస్తు చేసుకున్నారు.మహబూబాబాద్ మండలం, రెడ్యాల గ్రామం కు చెందిన సిహెచ్ లింగం, ఉషాన్, లు గ్రామ పరిధిలో ఉన్న రైస్ మిల్లుల వ్యర్థాల వలన తమ వ్యవసాయ భూములలో వ్యవసాయం చేయడం కష్టంగా ఉందని చర్యలు తీసుకోవాల్సిందిగా దరఖాస్తు చేశారు. ఇలా వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా (104) దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఇఓ రవీందర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, సర్ నమస్తే డిహెచ్ఓ మరియన్న, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

**- తొర్రూర్ లో వామపక్ష పార్టీల డిమాండ్.**



తొర్రూర్ డిసెంబర్30(నిజం చెప్పుతాం)పార్లమెంటులో అంబేద్కర్ను అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి ఆమిర్షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని త్వరూర్లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించడం జరిగింది. సోమవారం తోరూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో వామపక్ష పార్టీలు సిపిఎం, సిపిఐ, సిపిఐ న్యూడెమోక్రసీ, న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానపరిచేలా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను హోం మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని ధర్నా నిరసన కార్యక్రమం సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, సిపిఐ జిల్లా నాయకులు హోమ బిక్షపతి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు బుడుగుల లింగయ్య, ఆలకుంట్ల సాయిలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ, భారత పార్లమెంట్ చరిత్రలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత పై వ్యంగంగా మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. బిజెపి మనువాద ధోరణి మరోసారి పార్లమెంట్ సాక్షిగా బయటపడిందన్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం పార్లమెంటు ప్రతిష్టను అగౌరవపరచడం రాజ్యాంగ విలువలను అవమానించడమే అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవి అనుభవించడం అలాంటి గొప్ప మహానుభావుని అవమానించడం అవహేళన చేయడం బిజెపి రాజనీతికి నిదర్శనం అన్నారు. ఆదాని కుంభకోణాలు బయటపడకుండా ఉండేందుకు జమిలీ ఎన్నికలు అని కొత్త ఎజెండాను దేశ ప్రజలను దరిద్రంలోకి దిగజార్చే ప్రయత్నంలో భాగమే జమిలీ ఎన్నికలు అన్నారు. ప్రజా సమస్యల ఎజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంటు సమావేశాల సమయం వృధా చేయడం సరైనది కాదన్నారు. యావత్ భారత ప్రజలను అవమానపరిచే విధంగా అంబేద్కర్ను అవమానపరిచే వాక్యాలపై అమిత్ షాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు లేనివెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం డి యాకు బ్ , సిపిఐ మండల కార్యదర్శి బంధు మహేందర్ న్యూ డెమోక్రసీ నాయకులు బిక్షపతి, నాయకులు జమ్మల శ్రీను మార్క సాంబయ్య వెంకటరెడ్డి, సురపైన వీరన్న మల్లయ్య, ముద్రబోయిన వెంకన్న, రాములు, ఎల్లయ్య, యాకయ్య, జంజీరాల శంకర్ దారావత్ యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో జరిగే సిపిఐ శత వార్షికోత్సవ ప్రారంభ సభ



తొర్రూరు డిసెంబర్ 30(నిజం చెప్పుతాం) భారతదేశంలో 100 సంవత్సరాలు మొట్టమొదటి పార్టీ సిపిఐ,,, జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా నేడు సిపిఐ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక లక్ష మందితో జరుగుతున్న శతవార్షికోత్సవ ప్రారంభ బహిరంగ సభకు సిపిఐ నేతలు బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతి మాట్లాడుతూ దేశంలో స్వతంత్రం కంటే ముందు ఆవిర్భవించి నాటినుండి నేటి వరకు ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు ఈ దేశంలో పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా అనగారిన ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు దేశంలో కార్మికుల కోసం అన్ని వర్గాల ప్రజల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనునిత్యం టు ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు ఈ సందర్భంగా 99వ ఆవిర్వ దినోత్సవాలు పూర్తిచేసుకుని 100 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నేడు నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు జిల్లా నుండి సిపిఐ నేతలు బయలుదేరి వెళ్ళామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్,సాయి రెడ్డి నరసింహారెడ్డి, వీరన్న, మంగళపల్లి మల్లయ్య, యాకయ్య, బొల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన సీపీ

నిజం చెపుతాం. రామగుండం డిసెంబర్ 30.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు నమ్మకం,భరోసా కల్పించాలి.పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి.:పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.వార్షిక తనీఖీల్లో భాగంగా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి ,తనీఖీ చేసారు. తనీఖీ లో భాగంగా ఈరోజు గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా,సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు.అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును,రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని,ఆన్లైన్ చేస్తున్నారా అని పోలీస్ కమిషనర్ సిబ్బంది, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను,గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్,రౌడీ షీటర్ల వివరాలు,కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు,వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను,రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు,లా అండ్ ఆర్డర్ సమస్యలు గురించి,సమస్యాత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్,రౌడీ షీటర్స్ వివరాలు, నమోదు అయినా కేసుల వివరాలు, ఎన్ని కేసులు డిటేక్టివ్ చేశారు.పోలీస్ కమిషనర్,అని ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు.వచ్చే నూతన సంవత్సరం లో నేరాల నియంత్రణ కి ప్లాన్ ఆఫ్ యాక్షన్,ముందస్తు ప్రణాళిక గురించి అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు.పోలీస్ స్టేషన్ లో పని చేస్తూన్న సిబ్బంది తో





మాట్లాడి,ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టి కి తీసుకు రావాలి అని సూచించారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు,సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు,ముందస్తు సమాచార సేకరణ అవరమని,బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు.వారితో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐకి,సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు.బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం,అక్రమ రవాణా,సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్,గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు,లింగమూర్తి ఉన్నారు.

# నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గోదావరిఖని సబ్ డివిజన్ ప్రజలకు సూచనలు

నిజం చెపుతాం. రామగుండం డిసెంబర్ 30. నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవుమద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు: గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గోదావరిఖని సబ్ డివిజన్ ప్రజలకు సూచనలు, హెచ్చరికలు చేస్తూ గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది.గోదావరిఖని సబ్ డివిజన్ ప్రదేశాలలో డి.జె.లు మరియు ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదు.మద్యం సేవించి రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్, త్రిబుల్ డ్రైవింగ్ చేస్తూ వాహనములు నడుపరాదు, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును. ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి అన్నారు.డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకులు వేస్తూ వాహనాలపై తిరగుతూ గుంపులు, గుంపులుగా చేరి నడి




రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు, గొడవలకు, బెదిరింపులకు పాల్పడరాదు.హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు. డిసెంబర్ 31వ తేదీన సబ్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో పెట్రోలింగ్, విసబుల్ పోలిసింగ్, వాహనాల తనిఖీ లు, స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ముమ్మరంగా ఉంటుంది.మద్యం సేవించి అల్లర్లకు పాల్పడడం, ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హోరెత్తించడటం, బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొనబడును.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా. ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడును. తల్లిదండ్రులు ఈవిషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా గోదావరిఖని ఏసీపీ హెచ్చరించారు.

# ఎంఆర్పియస్ అధినేత మందకృష్ణ మాదిగ పార్టీలో చేరిన బీసీ నాయకుడు

## - చిట్యాల మండలం టేకుమట్ల మండలం ఇంచార్జ్ నానవేణ అజయ్ కుమార్



భూపాలపల్లి ( చిట్యాల) నిజం చెపుతాం, డిసెంబర్ 30: భూపాలపల్లి జిల్లాలోనీ చిట్యాల మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బీసీ విద్యార్థుల కమిటీ వేయడం జరిగింది. చిట్యాల మండలం టేకుమట్ల మండలం ఇంచార్జి బీసీ విద్యార్థులను ఏకం చేయడం కోసం నాన వేన అజయ్ కుమార్ విద్యార్థిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ వేసిన అనంతరం జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బీసీ, బహుజన వర్గాల విద్యార్థుల సమస్యల కోసం బహుజన మహనీయులు కోరుకున్న రాజ్యాధికారం ఆశయాలు సాధించే దిశగా బీసీ విద్యార్థులు మాదిగ విద్యార్థులతో కలిసి పోరాటంలో ముందుకు నడవాలని, ఎన్నికైన బీసీ విద్యార్థి నాయకులతో అంబాల అనిల్ కుమార్ మాట్లాడారు. ఈ సమావేశంలో మందకృష్ణ మాదిగ ఆశయాలు సాధించే దిశగా ముందుకు నడుస్తామని, మాదిగ విద్యార్థులు, బీసీ విద్యార్థులు మంద కృష్ణ మాదిగ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యక్షులు ఆరేపల్లి వెంకటేష్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు, బీసీ విద్యార్థి నాయకులు, విద్యార్థులు సన్నీ అజెయి, గురుకుంట్ల శ్రీశాంత్, ఉడుత జస్వంత్, జంగాపల్లి వెంకటేష్ మరియు తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# తల్లి మందలించినందుకు యువకుడు మృతి



నిజం చెపుతాం. రామగుండం డిసెంబర్ 30. మార్కండేయ కాలనీ, గోదావరిఖని కి చెందిన ముక్క రోహాక్,16 సంవత్సరాల అను అబ్బాయి, ఎన్ టి పి సి సచ్ దేవ్ కాలేజీ లో.. ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతున్నాడు. రోహాక్ కాలేజీ కి సరిగా వెల్లక, ఫ్రీ ఫైనల్. 1 ఎక్షమ్ రాయలేదు. ఎప్పుడు బయట తిరుగుతూ.. రాత్రి వరకి ఇంటికి వచేవాడు. నిన్న అలాగే ఇంటికి రాగ, రోహాక్ తల్లి అతన్ని ఇలా చేస్తే నీ కెరీర్ ఏం కావాలి, పద్ధతి మార్చుకోవాలని మందలించగా, దాంతో రోహాక్ మనస్తాపం చెంది,జీవితం పైన విరక్తి చెంది, పెంట్ హౌస్ యొక్క ఇనుప రోడ్ కు, చిరతో ఉరివేసుకొని చనిపోయినాడు. మృతుని తల్లి రమాదేవి పిర్యాదు మేరకు, రమేష్, ఎస్ ఐ కేసు నమోది చేసి, దర్యాప్తు ప్రరంబించనైనది.

# విలేఖర్లకు అమ్మ పేరుతో మొక్కల పంపిణి




## - హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ఐఎంఐ హాల్లో టి యు డబ్ల్యూ జె హెచ్‌బి143, మహాసభ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటికి ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, అమ్మ పేరు తో విలేఖర్లకు 26 హుండీలల్లో 26 మొక్కలు పెట్టి బహుకరించారు.ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ.ప్రతి ఒక్కరు మీ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. మీకు మొక్కలు కావాలి అంటే మా ఇంటి వద్ద మీకు ఇచ్చేందుకు మొక్కలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రంట్ మిడియా , ఎలక్రానిక్ మీడియ విలేఖర్లు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ డిసెంబర్ 30 నిజం న్యూస్ మరిపెడ న్యూస్:-మరిపెడ మండల కేంద్రంలో యుఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన యు ఎస్ ఎఫ్ ఐ నాయకత్వం యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రియంబర్మెంటు స్కాలర్షిప్లు 8వేలపై కోట్లు చిలుకు విడుదల చేయాలని సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కస్తూర్బా గాంధీ విద్యార్థులు విద్య దూరం కాకుండా ప్రభుత్వం విచారణ జరిపి విద్యార్థులకు పాఠాలు బోధించే విధంగా ఏర్పాటు చేయాలని సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆర్టీసీ బస్టాండ్ పనులు వేగవంతం చేయాలని గర్ల్స్ కాలేజీ హాస్టల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మోడల్ పాఠశాల ఠాగూర్ కళాశాల బస్టాండ్ సెంటర్ కు వచ్చేటువంటి ఆడపిల్లలను ఆకతాయిలు ర్యాగింగ్ చేస్తున్నారు ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని వీరబాబు మాట్లాడుతూ అన్నారు ఆకతాయిల వల్ల విద్యార్థులు



విద్యకు దూరమయ్యేటువంటి అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు అక్షితు చరణ్ మణికుమార్ మణికృష్ణ ఫర్హాన్ దివ్య అఖిల జోష్ణ శృతి తదితరులు పాల్గొన్నారు

# హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా రావూరి రామచంద్రయ్య నియామకం



బయ్యారం:డిసెంబర్.30.(నిజం చెపుతాంతెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ ఉమెన్స్ సేఫ్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ కి చెందిన రావూరి రామచంద్రయ్య ను నియామకం చేసినట్లు సోమవారం వారు తెలిపారు.ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం,హ్యూమెన్ లీగల్ అడ్వైజ్ ద్వారా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలుఅందిస్తుందని,మహబూబాబాద్ జిల్లా హ్యూమన్ రైట్స్ ఉమెన్స్ సేఫ్టీ నూతన లీగల్ అడ్వైజ్ టీం ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు వారు తెలిపారు.నాపై విశ్వాసంతో నాకు రాష్ట్ర ఉపాధ్యక్షపదవి ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ లీగల్ అడ్వైజర్ సయ్యద్ అబ్దుల్ రహీమ్ పటేల్ కు వారి టీం సభ్యులకు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

## - పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ డిసెంబర్ 30 నిజం న్యూస్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని అందరిని రెగ్యులరైజ్ చేయాలని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలో గత 25 రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక దీక్షా శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా చాలిచాలని వేతనాలతో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేసి,ఈ సమ్మె విరమించడానికి ప్రభుత్వం వెంటనే వారితో చర్చలు జరపాలని కోరారు. ఉపాధ్యాయినీలను అక్రమంగా డెప్యుటేషన్ పై కెజిబివి లకు పంపడాన్ని తీవ్రంగా ఖండించారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉద్యమాన్ని నిర్వీర్యం




చేయడం సరికాదన్నారు.మండలంలోని ఉపాధ్యాయులు కూడా నిరవధిక సమ్మె చేస్తున్న ఉద్యోగులకు మద్దతుగా నిలిచి వారి పాఠశాలలకు ఎవరు కూడా వెళ్ళకుండా సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,సిఆర్పీలు రవీందర్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల కు సంఘీభావం తెలిపిన శ్రీపాల్ రెడ్డి



## - మహంకాళి వీర న్న, సమగ్ర శిక్ష మహబూబాబాద్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30,( నిజం న్యూస్).సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న సమ్మెకి సంఘీభావం తెలియజేసి మాట్లాడుతున్న టిఆర్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఇంజనీ శ్రీపాల్ రెడ్డి గత 18 సంవత్సరాలుగా విద్యాశాఖలు అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం త్వరలోనే వారి సమస్యను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నాను ఏది ఏమైనా గతంలో ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి మాటకు కట్టుబడి ఉంటాడని అనుకుంటున్నాను. ఈ రాష్ట్రంలో విద్యాశాఖ కి సంబంధించిన సమస్యలపై నిరంతరం పోరాటం చేసి సంఘంగా టిఆర్టియు టీఎస్ ముందుంటుందని గుర్తు చేశారు. గతంలో కూడా సమ్మె కాలానికి వేతనం ఇప్పించినటువంటి సంఘం టిఆర్టి సంఘం ఇప్పుడు కూడా మీ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తాం. ఒకవేళ ప్రభుత్వం కాలయాపన చేసినట్లయితే భవిష్యత్తులో మీరు తీసుకునే నిర్ణయాలకు నిరసన కార్యక్రమాలకు అందుబాటులో మా పి ఆర్ టి సంఘం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంక బద్రి నారాయణ, ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి , టిఆర్టి జిల్లా రాష్ట్ర నాయకులు అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న 16 కేజీబీవీల ప్రత్యేక అధికారులు సుమలత మున్ని నీలిమ వివిధ విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులు నవీన్, భాస్కరరావు ,ఉదయ్, గణేష్, ప్రభాకర్, అనిల్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవ చేయడానికి సిద్ధంగా ఉన్న..

## - నాకు ఒక అవకాశం ఇవ్వండి నేనంటే ఏమిటో నిరూపించుకుంటా.

## - రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉత్సాహం చూపి స్తున్న యువకుడైన బానోతు వీల%శీ%దర్.



స్టేట్ బ్యూరో. డిసెంబర్ 30,( నిజం న్యూస్)మరిపెడ మండలంలోని తండా ధర్మా రం. ఈ తండాలో 90 శాతం విద్యావంతులే. అలాగే ధనవంతులు కూడా. తండా ధర్మారం గ్రామపంచాయతీ అయినప్పటినుండి ద గ్రేట్ భగవాన్ నాయక్ ఫ్యామిలీ నుంచి సర్పంచులు ఎన్నిక కావడం జరుగుతుంది. తండా ధర్మారం గ్రామం ను గ్రామపంచాయతీ పరంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఆ కుటుంబం నుండి అనేకమంది ఇప్పటివరకు సర్పంచ్ పదవిలో కొనసాగినారు. ఇది ఇలా ఉంటే ఆ తండా నుండి రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో ఒక ఉత్సాహవంతుడైన యువకుడు ఉత్సాహం చూపిస్తున్నాడు. ఈ ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే నేనంటే ఏమిటో నిరూపించుకుంటాను. అని ఊరి పెద్దలను వేడుకుంటున్నాడు. నన్ను సర్పంచిగా ఎన్నుకుంటే తాండ ధర్మారంలో అభివృద్ధిలో పరుగులు తీయిస్తానని చెబుతున్న బానోతు వీల%శీ%దర్.ఈ ఒక్క సారి తనకు అవకాశం ఇవ్వండి అని ద గ్రేట్ భగవాన్ నాయక్ ఫ్యామిలీని కూడా అభ్యర్థిస్తున్నారు. ఒకసారి నాకు అవకాశం ఇవ్వాలని ధర్మారం తండా ప్రజలను కోరుకుంటున్న నోతు వీలందర్.

# అన్నువల్ క్రైమ్ ప్రెస్ మీట్



నిజం చెపుతాం.రామగుండం. డిసెంబర్ 30"అన్నువల్ క్రైమ్ ప్రెస్ మీట్ రామగుండం పోలీస్ కమిషనరేట్ లో " కార్యక్రమం నురామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి నిర్వహించి, 2024 సంవత్సరం లో జరిగిన నేరాలు, నిందితులకు పడిన శిక్షలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, నేరాల నియంత్రణ కు తీసుకొన్న ప్రత్యేక చర్యలు తదితరులు అంశాల పై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఏసిపి ఏం రమేష్. రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు,ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్,సుందర్ రావు,ఆర్ ఐ లు దామోదర్, మల్లేష్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 2025వ సంవత్సర క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ



నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి డిశంబర్ 30 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 2025వ సంవత్సర క్యాలెండర్, డైరీ ంఅనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతులమీదుగా రామవరంలో అయన స్వగృహం నందు ఆవిష్కరింవబడింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఎస్. టి. యూ యొక్క సేవా కార్యక్రమాల్ని మెచ్చుకోవడం జరిగింది. ఉపాధ్యాయుల యొక్క శ్రేయస్సుకి సంఘం చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ నాయకులు పుట్టా గంగాధర చౌదరి, సర్పంచుల సంఘం అధ్యక్షులు పడాల వెంకటరామారెడ్డి,ఎస్. టి. యూ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ మెంబర్తమలంపూడి ఈశ్వర్ రెడ్డి , ఎస్. టి. యూ రాష్ట్ర నాయకులు వెలగల బామిరెడ్డి, ఎస్. టి. యూ బిక్కవోలు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ద్వారంపూడి సురేందర్ రెడ్డి, ఎస్. టి. యూ నాయకులు టి .సూరిబాబు,పడాల సత్యనారాయణ రెడ్డి, లచ్చిరెడ్డిసత్యనారాయణ,గొలుగురి శ్రీనివాస్ రెడ్డి, సబేళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సీరం అప్పారావు పాల్గొనడం జరిగింది

# ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమము





ఆదోని డిసెంబర్ 30 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) ముస్లిం మైనారిటి మోర్చ తరుపున రాష్ట్ర బిజెపి ముస్లిం మైనారిటి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా ఆద్వర్యంలో ఆదోని మహిళా మాతాశిశు వైద్యశాలలో గర్భణులకు, బాలింతలకు పాలు,బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా వెల్లాల మధుసూదనశర్మ, సీనియర్ న్యాయవాది లోకేష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సంధర్భంగా మధుసూధనశర్మ, లోకేష్ కుమార్ లు మాట్లాడుతూ ఆదోని ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన మహబూబ్ బాషా కు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే మాతాశిశు వైద్యశాలలో గర్భవతులు, బాలింతలు కూడా ఎమ్మెల్యే నిండూనూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీస్సులు అందించడం చాలా సంతోషంగా ఉందని మధుసూదన శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో పూల రఘు, కడిమెట్ల రామకృష్ణ ,సోడాల ఉరుకుందప్ప, అడ్వకేట్ చాంద్ భాషా, శ్రీరాములు, ముని స్వామి,షెక్షావలి,నబీరసూల్, మురారి రఘు, టైలర్ వలి, నరశింహులు, మొదలైన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిభద్రతకు అధిక ప్రాధాన్యత

**- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**- 2024 వార్షిక నివేదిక విడుదల**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 30: -జిల్లాలో ఉన్న ప్రజల భద్రతకు, వారి రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగడం మంచి శుభ పరిణామని ఆయన చెప్పారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కాకినాడ జిల్లా పోలీస్ పనితీరు, చేపట్టిన అంశాలు, కేసుల వివరాల వార్షిక ప్రణాళికను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోక్సో చట్టంపై అవగాహన ఇచ్చామని అలాగే జిల్లాలోని పాఠశాలల్లో గుడ్, బ్యాడ్ టచ్ వంటి వాటిపై వివరించామన్నారు. జిల్లాలో మహిళా రక్షణకు 35 టీములు 1లక్షా 26 వేల మందికి పైగా అవగాహన చేసామన్నారు. ఎస్సీ ఎస్టీలు పై 2023లో 52 కేసులు నమోదవ్వగా ఈ ఏడాది 65 కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేసామన్నారు. గతేడాది జరిగిన ఆయా రోడ్డు ప్రమాదాల్లో 36 మంది మరణించగా ఈ ఏడాది 295 మంది మృతి చెందారన్నారు. ప్రమాదానికి కారణమైన చోట రక్షణ చర్యలు తీసుకున్నామని అక్కడ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. 2023లో తాగి వాహనం నడిపిన 5805 మందికి అపరాధ రుసుం విధించగా ఈ ఏడాది 7879 మందికి అపరాధ రుసుము విధించామన్నారు. సైబర్ క్రైమ్ ద్వారా 2023లో 8.32 కోట్లు నష్టం పోగా ఈ ఏడాది 26.57 కోట్లను పోగొట్టుకున్నారన్నారు. గంజాయి, డ్రగ్స్ కేసులకు సంబంధించి 1337 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని 87 మందిని అరెస్ట్ చేసి వీటి జోలికి పోకుండా విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి స్టేషన్కి ఒక డ్రోన్ కెమెరా ఏర్పాటు చేయాలనుకుంటున్నామని వెల్లడించారు. అపార్ట్మెంట్ యజమానులు సీసీ కెమెరాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని తద్వారా దొంగతనాలు, నేరాలు నిరోధానికి ఎంతో కీలకమవుతాయన్నారు. రానున్న నూతన సంవత్సర వేడుకలకు యువత మద్యం ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి ఆనందంగా వేడుకలు చేసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకాంక్షించారు.

# విద్యుత్ చార్జీల బాదుడు జగన్ దే...


**- విద్యుత్ చార్జీలు పెంచిన వారే నిరసనలు చేయడం విడ్డూరం..**

**- రూరల్ లో 53 వేల సభ్యత్వాలతో జిల్లా ఫస్ట్.. కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"**



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ జగన్ బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 30 : - జగన్ అవినీతి వలనే రాష్ట్రంలో విద్యుత్ భారాలు అని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. కో ఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి లు తమ శ్రేణులతో కలిసి ఇంద్రపాలెం గ్రామంలో పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి కల్యాణ మండపం లో తెదేపా సభ్యత్వ నమోదు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ...వైయస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ. 32,166 కోట్ల అదనపు భారం మోపారని అన్నారు.అప్పుడు పెంచిన చార్జీలే ఇప్పుడు అమలు అవుతున్నాయన్నారు.విద్యుత్ రంగం పై రూ. లక్ష 30వేల కోట్లకు పైగా భారాన్ని మోపిన మాజీ సీఎం జగన్ రెడ్డి వినయోగదారునిపై ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రతినెలా అదనపు వసూలు చేసారని వివరించారు. విద్యుత్ చార్జీలు పెంచిన వారే నిరసనలు చేయడం విడ్డురంగా ఉందని ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యుత్ సంస్థలపై రూ. 49,596 కోట్లు అప్పులు పెరిగాయని, విద్యుత్ వినియోగదారులపై రూ. 32,166 కోట్ల అదనపు భారం పడిందన్నారు. జెన్కో విద్యుత్ ప్లాంట్ లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయ సాయి రెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గే ప్రధాన కారణమని అన్నారు.పెరిగిన విద్యుత్ ఛార్జీలకు అప్పట్లో రాష్ట్ర ప్రజలు మొత్తం రోడ్లపైకి వచ్చి నిరసన చేశారని ఇప్పుడు వైసీపీ నేతలు రాజకీయం చేసేందుకే నిరసనబాట పట్టారని అన్నారు. ప్రజలపై చంద్రబాబుతో అదనపు భారం మోపడం లేదన్నారు. జగన్ ఎన్ని డ్రామాలు ఆడినా, ఎన్ని నిరసనలు చేపట్టిన ప్రజల మద్దతు ఉండబోదని స్పష్టం చేశారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు నమ్మినందు వల్లే నవంబర్ 26న నారా లోకేష్ చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 53 వేల సభ్యత్వాలు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నమోదు చేయించుకోవడం జరిగిందన్నారు. 40 వేలకు పైగా క్రొత్త సభ్యత్వాలు నమోదు అయ్యాయని,13వేల సభ్యత్వాలు రెన్యూవల్ చేయించుకున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు పాలన కొనసాగుతుందని, దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనన్ని సభ్యత్వాలు తెలుగుదేశం పార్టీ నమోదు చేసిందని అందుకు నిదర్శనమే రాష్ట్రంలో 90 లక్షలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ కు 286 అర్జీలు..



కాకినాడ, డిసెంబర్ 30 (నిజం ప్రతినిధి):ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు తగిన పరిష్కారాలు అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కే.వీ.రామలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-286 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో పురస్కారించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, అర్జీదారునికి సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారం ప్రగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో డిసెంబర్ 31న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం

కాకినాడ, డిసెంబర్ 30 (నిజం ప్రతినిధి): కాకినాడ జిల్లాలో ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక భద్రత కింద ప్రతినెల వృద్ధులు, వితంతు, ఒంటరి, దివ్యాంగులు, దీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తులు, కళాకారులకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగా డిసెంబర్ 31న పంపిణి చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2 లక్షల 73 వేల 202 మందికి 116.08 కోట్ల రూపాయలు సామాజిక భద్రత కింద వివిధ రకాల పింఛన్ల లబ్ధిదారులకు అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2025 జనవరి మాసం ఎన్టీఆర్ భరోసా పింఛను జనవరి మొదటి తేదీన పంపిణీ చేయవలసి ఉండగా ఒకటో తేదీ కొత్త సంవత్సరం కారణంగా ప్రభుత్వం ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31, మంగళవారం ఉదయం 6 గంటల నుంచి పింఛన్ల పంపిణీ చేయాలని నిర్ణయించిందన్నారు. గ్రామ/వార్డ్ సచివాలయాల సిబ్బంది పింఛను దారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ల అందించడం జరుగుతుందని, 31 వ తేదీ మంగళవారం నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా పింఛన్లు పంపిణీ విజయవంతంగా పూర్తి చేయాలని జరగాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకున్న నిర్ణయం ప్రకారం డిసెంబర్ 15 లోపు చనిపోయిన పింఛన్ దారుని భార్యకు(స్పౌజ్ పింఛను) పింఛను అందించాలని నిర్ణయించడంతో జిల్లాలో 261 మందికి స్పౌజ్ పింఛను అందించేందుకు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. వీరికి కూడా 31 వ తేదీనే పింఛన్ల పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వెల్లడించారు.

# ఘనంగా కూటమి ఎమ్మెల్యే పార్థసారథి జన్మదిన వేడుకలు



ఆదోని డిసెంబర్ 30 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) టీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె అదికృష్ణమ్మా ఆధ్వర్యంలో మండలం లోని మండగిరిలో గుడిసె అదికృష్ణమ్మ నివాసం లో పార్థసారథి ఎమ్మెల్యే అన్నకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు కలకాలం జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, అలాగే మీరు మరెన్నో ఉన్నత పదవులకి చేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ ను కట్ చేశారు ఈ కార్యక్రమంలో సాదిక్ వలి, మాజీ ఎంపీపీ మురళి, కపటి మాజీ ఎంపిటిసి సర్పంచ్ మాధవ్, నాయి బ్రాహ్మణ నాయకుడు గోపాల్, సంతే కుడ్లూరు రాఘవరెడ్డి, మూకన్నా, ఇంద్రానగర్ రామకృష్ణ, దేవేంద్ర, బైచిగేరి రామంజి, మండగిరి బాబురావు, రేవన్ కుమార్, విజయ్, చిట్టి, శుక్రవారం పేట చంద్ర, ఇంద్రనగర్ వీరేష్, భరత్ కుమార్, చిరంజీవి, మునిస్వామి, ఖాసిం, బసవరాజ్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన,అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

**- ఏపి ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల డిమాండ్...**


నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా): పార్లమెంట్లో రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని, డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు, రంగవల్లి నగర్ లో నిరసన ధర్నా ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్ అంటూ అనడం ఫ్యాషన్ అయిపోయిందని, అదేదో దేవుని స్మరించుకుంటే స్వర్గానికి వెళ్తారు అంటూ..... అంబేద్కర్ ని కించపరుస్తూ, అవమానకరంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని బిజెపి అధికారం చేపట్టినప్పటి నుండి రాజ్యాంగం పట్ల వారికి ఉన్న విషాన్ని వెళ్లకకుతున్నారన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను ఖండించవలసిన ప్రధాని మోడీ సమర్థించడమే దీనికి ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుధర్మాన్ని తీసుకురావాలనే కుట్రలతో బి.జె.పి వ్యవహరిస్తుందన్నారు. మతాన్ని, దేవుళ్లను అడ్డుపెట్టుకుని ఇప్పటికే దేశాన్ని కార్పొరేట్ శక్తుల చేతులకు అప్పగించారన్నారు. ప్రజలను పక్కదోవ పట్టించడానికీ, ప్రజల మధ్య విభేదాలు పెంచడానికి బిజెపి నాయకులకు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందని కర్ణాకుల పేర్కొన్నారు. అమిత్ షా అంటున్నా స్వర్గం ఏమోగానీ, బిజెపి ప్రభుత్వం నరకం చూపిస్తుందని నేరచరిత్ర ఉన్న మీకు ప్రపంచ మేధావి అత్యున్నత విద్యావంతుడైన, ఈ దేశ దశ, దిశ నిర్దేశించిన అంబేద్కర్ పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. తక్షణమే అమిత్ షా ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని, దేశ ప్రజలకు ఆయన క్షమాపణలు చెప్పాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మా పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్




డివిజన్ నాయకులు డిసెట్ సురేష్, కొండెపూడి మంగమ్మా, కరుణ, రామారావు తదితరులు నాయకత్వం వహించారు.

# నూతన సంవత్సరానికి సిద్ధమవుతున్న పూల బొకేలు

**- కడియం నుంచి రాష్ట్ర నలుమూలలకు బొకేలు సరఫరా**





నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో( ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా): నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు తెలపడంలో పూల బొకేలు కీలకపాత్ర పోషిస్తాయి. పలు రకాల పువ్వులతో ఈ బొకేలు తయారు చేస్తుంటారు. అయితే పువ్వులకు ప్రసిద్ధి చెందిన తూర్పుగోదావరి జిల్లా కడియం మండల వ్యాప్తంగా తయారయ్యే ఈ బొకేలు రాష్ట్రం నలుమూలలకు సరఫరా అవుతాయి. బుధవారం జరిగే ఈ నూతన సంవత్సర వేడుకలకు అవసరమైన బొకేలను సోమవారం నుంచి పెద్ద ఎత్తున తయారీ మొదలుపెట్టారు. కడియపులంక కేంద్రంగా తయారయ్యే ఈ బొకే లకు ఎక్కడలేని డిమాండ్ ఉంటుంది. కడియపులంకతో పాటు బుర్రిలంక, కడియం, కడియపుసావరం తదితర గ్రామాల్లో ఈ బొకేల తయారీ చేపడుతున్నారు. కడియపులంక అంతర్రాష్ట్ర పూల మార్కెట్లో పువ్వులు కొనుగోలు చేసి రాష్ట్ర నలుమూలకు బస్సులు, రైళ్లు ద్వారా సరఫరా చేస్తారు.అదే మాదిరిగా ఈ బొకేలను ఆర్డర్లపై తయారు చేస్తున్నారు. వందలాది మంది ఇప్పుడు ఈ బొకేల తయారీలో నిమగ్నమై ఉన్నారు. వంద రూపాయలు బొకే నుంచి ఆర్డర్ పై పదివేల రూపాయల విలువైన బొక్కలను కూడా ఇక్కడ తయారు చేస్తున్నారు. బెంగుళూరు, ఊటీ తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పూలను దిగుమతి చేసుకొని బొకేలు తయారు చేస్తున్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు, కృష్ణా జిల్లాలతోపాటు ఉభయగోదావరి జిల్లాలకు ఇక్కడ బొకేలు పెద్ద మొత్తంలో తీసుకెళ్లి రిటైల్ గా అమ్మకాలు సాగిస్తుంటారు. ఈ బొకే ల తయారీలో ఇతర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకున్న జర్బరా, ఆర్కెడ్, స్నోన్ బాల్, గ్లాడ్, తార్నుషన్, రిషాంత్, డచ్చీ రోజెస్ వంటి ఖరీదైన పూలను వినియోగిస్తారు.

# బీసీల పక్షపాతి సిఎం చంద్రబాబు

**- సీఎస్ గా విజయానంద్ నియామకంపై మంత్రి సుభాష్ హర్షం**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం,)చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్..డిసెంబర్ 30.. నిజం న్యూస్.. రాష్ట్రంలో బీసీల పట్ల తనకున్న నిబద్ధతను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి చాటుకున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్) గా బీసీ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ను నియమించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి సుభాష్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని సి ఎస్ గా నియమించడం గర్వకారణమన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ%శీ% నుంచి బీసీలకు పెద్దపీట వేస్తూ వస్తోందన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, అందరి అన్నగా పిలుచుకునే స్వర్గీయ నందమూరి తారక రామారావు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బడుగు, బలహీన వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తూ వస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ కు సీఎం చంద్రబాబు



అవకాశమిచ్చారన్నారు. బీసీ బిడ్డకు కీలకమైన బాధ్యతలు అప్పగించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి సుభాష్ ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు బడుగు బలహీన వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వాములు చేస్తున్నారని మంత్రి సుభాష్ కొనియాడారు. కీలకమైన పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూ శాసనసభ స్పీకర్, డిజిపి, టిటిడి ఈ.ఓ , పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్గంలోనూ స్థానం కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో బీసీలను గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.